జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ? ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 28 | హైదరాబాద్, నవంబరు 23 బుధవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# ఫారెస్ట్ అధికారుల పై దాడిని ఖండించిన కేసీఆర్



భద్రాద్రి కొత్తగూడెం ( ప్రజా పాలన. ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో, గుత్తికోయల దాడిలో మరణించిన ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీ శ్రీనివాస రావు మరణం పట్ల ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దోషులకు కఠినంగా శిక్షలు పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిజిపి శ్రీ మహేందర్ రెడ్డిని సీఎం ఆదేశించారు. మరణించిన ఎఫ్.ఆర్.ఓ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియాను సీఎం ప్రకటించారు. దాడిలో మరణించిన శ్రీనివాస రావు డ్యూటీలో వుంటే ఏవిధంగానైతే నిబంధనల ప్రకారం జీతభత్యాలు అందుతాయో అవే నిబంధనల ప్రకారం ఆయన కుటుంబానికి పూర్తి వేతనాన్ని అందించాలని, రిటైర్ మెంట్ వయస్సువరకు వారి కుటుంబ సభ్యులకు ఈ వేతనం అందచేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. కారుణ్య నియామకం కింద కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ఎఫ్.ఆర్.ఓ పార్థివ దేహానికి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సీఎస్ శ్రీ సోమేశ్ కుమార్ ను సీఎం ఆదేశించారు. అటవీశాఖ మంత్రి శ్రీ ఇంద్రకరణ్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ లు ఎఫ్.ఆర్.ఓ అంత్యక్రియల్లో పాల్గొని సంబంధిత ఏర్పాట్లు దగ్గరుండి చూసుకోవాలని సీఎం ఆదేశించారు.విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఏమాత్రం సహించబోమని సీఎం స్పష్టం చేశారు. దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం అండగా వుంటుందని ఎలాంటి జంకు లేకుండా తమ విధిని నిర్వర్తించాలని, ఈ సందర్భంగా సీఎం భరోసా ఇచ్చారు.

# మంత్రి మల్లారెడ్డి, వారి బంధువు ఇంట్లో ఐటి సోదాలు..

**రూ. రెండు కోట్ల నగదు సీజ్ చేసిన ఐటీ అధికారులు**



హైదరాబాద్ :మంత్రి మల్లారెడ్డి విద్యాసంస్థలు.. ఆయన కుటుంబసభ్యులు, బంధువుల ఇళ్లల్లో జరుగుతున్న ఐటీ దాడుల్లో కొత్త విషయాలతో పాటు నోట్ల కట్టలు కూడా వెలుగులోకొస్తున్నాయి. కీలక డాక్యుమెంట్లు.. కళ్లు చెదిరే కోట్ల కొద్ది నోట్లకట్టలు అధికారులు సీజ్ చేస్తున్నారు. మల్లారెడ్డి.. ఆయన తనయులు మహేందర్‌రెడ్డి, భద్రారెడ్డి, అల్లుడు రాజశేఖర్‌రెడ్డిల నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు. 50వాహనాల్లో 175మంది అధికారులొచ్చారు. 50 టీమ్స్‌గా విడిపోయి 50చోట్ల మెరుపు దాడులు మొదలెట్టారు. ముందుగా బోయిన్‌పల్లిలోని (మిగతా 2లో..)

# పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి తెలంగాణ మహిళా అధ్యక్షురాలిగా దేవశెట్టి రజిత...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యాధికారం ఏకైక లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్రం లో మరో ముందడుగు వేసింది. పార్స్ తెలంగాణ మహిళా విభాగం అధ్యక్షురాలిగా దేవశెట్టి రజిత ను నియమిస్తున్నట్లు ప్రకటించారు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు. ఈ సందర్భంగా పార్స్ జాతీయ కార్యాలయం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమం లో పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి మహిళా నేతలు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరి సీతామహాలక్ష్మి, స్నేహ సంస్థల హెచ్ ఆర్ పద్మాశర్మ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి, మహిళా హక్కులు సాధించుకోవడం కోసం పార్స్ నిర్విరామంగా కృషి చేస్తూనే ఉంటుందన్నారు.పార్స్ లో మహిళల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు రజిత కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు పార్స్ మహిళా నేతలు పాల్గొని దేవశెట్టి రజిత కు శుభాకాంక్షలు తెలిపారు.

# యువతే మన బలం..

## రోజ్‌గార్ మేళాలో అభ్యర్థులకు నియామక పత్రాలను అందించిన ప్రధాని మోడీ..



ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. రోజ్‌గార్ మేళాలో కొత్తగా నియమితులైన 71 వేల మంది అభ్యర్థులకు అపాయిట్మెంట్ లెటర్స్‌ను పంపిణీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ పలు రాష్ట్రాల అభ్యర్థులకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ ఓరియంటేషన్ కోర్సు 'కర్మయోగి ప్రారంభ్' మాడ్యూల్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించారు. యువతను మరింత శక్తివంతం చేయడానికి, దేశాభివృద్ధిలో వారిని భాగం చేయడానికి రోజ్‌గార్ మేళాను ప్రారంభించినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు మిషన్ మోడ్‌లో పనిచేస్తున్నామని చెప్పారు. రోజ్‌గార్ మేళాల ద్వారా ఎంపికైన యువత ప్రభుత్వ ప్రతినిధులుగా ఉంటారని.. ప్రభుత్వంలో సామర్థ్యాల ను పెంచడానికి వారంతా కష్టపడి పని చేయాలని ప్రధాని కోరారు. దేశం అమృతకాలంలోకి ప్రవేశిం చిందని.. ఈ యుగంలో కొత్త బాధ్యతను పొందుతున్నారంటూ తెలిపారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికలో యువత రథసారథిగా మారుతారని ప్రధానమంత్రి మోడీ పేర్కొన్నారు.ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం 'రోజ్‌గార్ మేళా' (ఉపాధి మేళా) ను ప్రారంభించిం ది. నిరుద్యోగ నిర్మూలనలో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన చేపడతామని ప్రధాని నరేంద్ర మోడీ.. అంతకు ముందు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ఇచ్చిన హామీని నిలబెట్టుకునే ప్రయత్నంలో భాగంగా కేంద్రం చర్యలు చేపట్టింది. రోజ్‌గార్ మేళా చేపట్టి ఎంపికైన అభ్యర్థులకు వెనువెంటనే నియామక పత్రాలు అందజేసేందుకు ఏర్పాట్లను సైతం చేసింది.నిరుద్యోగులు వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడంతో పాటు దేశాభివృద్ధిలో భాగస్వాములను చేసేందుకు రోజ్‌గార్ మేళా దోహదపడుతోందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అక్టోబర్ నెలలోనూ ఇదే పద్ధతిలో రోజ్‌గార్ మేళా కింద 75 వేల మంది అభ్యర్థులకు కేంద్రం నియామక పత్రాలు అందజేసిన సంగతి తెలిసిందే.

# కన్నీటిపర్యంతమైన బండి సంజయ్



హైదరాబాద్: భారతీయ జనతా పార్టీ తెలంగాణ అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ భావోద్వేగానికి గురయ్యారు. హైదరాబాద్ శివారులోని ఓ రిసార్ట్స్‌లో నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ ప్రధాన కార్యదర్శి, సంఘ్ ప్రచారక్ అయిన బీఎల్ సంతోష్‌కు టీఆర్ఎస్ ప్రభుత్వం నోటీసులు జారీ చేయడంపై బండి సంజయ్ కన్నీళ్లు పెట్టుకున్నారు. సంఘ్ ప్రచారక్‌లను కేసీఆర్ అవమానపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎంపీ, ఎమ్మెల్యే కావాలని బీఎల్ సంతోష్ అనుకోలేదని, ఆస్తులు కూడబెట్టలేదని, విదేశాల్లో వ్యాపారం చేయలేదని చెప్పారు. ఢిల్లీ మద్యం స్కామ్ నుంచి బయట పడేందుకే సంతోష్‌ను అవమానిస్తున్నారని బండి సంజయ్ వాపోయారు. బీఎల్ సంతోష్ జోలికి వస్తే ఊరుకోబోమని, సహించబోమని స్పష్టం చేశారు.కేసీఆర్ కేంద్ర నిధులను దారి మళ్లిస్తున్నారని, సంక్షేమ పథకాలను తప్పుదోవ (మిగతా 2లో..)



## పేదవాడి కళ , తెలంగాణ ఆడపడుచులకు మేనమామ కేసీఆర్



బూర్గంపాడు (ప్రజా పాలన.)ఇల్లు కట్టి చూడు అనే సామెత ఊరికే రాలేదు.ఒక సామాన్యుడు ఇల్లు కట్టాలన్నా తన బిడ్డకు పెళ్లి చేయాలన్నా అప్పుల పాలు కావాల్సిందే...ఈరోజుల్లో బిడ్డ పెళ్లి అంటే విందులకు వినోదాలకు మాత్రమే మొగ్గు చూపే రోజులు... కొంత సాయం చేయమని అడిగితే దూరం జరుగుతరు.అలాంటిది మన ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ప ,థకం ద్వారా ఆడబిడ్డల మేనమామ అయ్యి రాష్ట్రంలో 11.62 లక్షల మందికి లబ్ది చేకూర్చడం అంటే మాములు విషయం కాదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అంతేకాకుండా రైతుల కోసం రైతుబంధు ,దళితుల కోసం దళిత బంధు పెట్టిన మహానుభావుడని ఆయన ఈ సందర్భంగా అన్నారు. పేదవాడు సొంత ఇంటి కల కోసం మూడు లక్షల రూపాయలతో పేదవాడికి ఇల్లు నిర్మించబోతున్నారని మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీళ్లు అందిస్తున్నారని, 24 గంటలు కరెంటు నిర్విరామంగా అందిస్తున్నారని, రైతుల కోసం ఉచితంగా కరెంటు ఇస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు



ప్రజా పాలన షాబాద్ :-జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు భాగంగా మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ షాబాద్ మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మండలంలోని 10 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విభాగాల్లో విడివిడిగా విజేతలుగా నిలిచిన పాఠశాలలను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల నుండి ఇంగ్లీష్ మీడియం విజేతలుగా ఎంపికైన జడ్పిహెచ్ఎస్ (బాలికలు) షాబాద్ విద్యార్థులు ఎం పల్లవి, ఆర్ భార్గవి, శ్రావణి, ప్రభుత్వ తెలుగు మీడియం పాఠశాలల విభాగం నుండి జడ్పీ హెచ్ ఎస్ (బాలురు) షాబాద్ విద్యార్థులు ఎం రవి, పి శృతి, టీ నందిని జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి ఇంగ్లీష్ మీడియం విభాగానికి సంబంధించి శ్రీ చైతన్య హైస్కూల్ ,నాగర్ గూడ విద్యార్థులు విజేతలుగా జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని, పాఠశాలలో చదివిన సైన్సును నిత్య జీవితానికి అనువదించుకోవాలని ఆ విధంగా చేసినట్లయితే ఎన్నో శాస్త్ర ఆవిష్కరణలు జరిగి, మన సమాజం శాస్త్రీయ సమాజంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు మూఢనమ్మకాలను వదలాలి. ప్రభుత్వాలు మూఢనమ్మకాల నిరోధక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ ఇంచార్జ్ రాజేశ్వరి గారు, డేవిడ్ గారు మరియు వివిధ పాఠశాలల నుండి హాజరైన ఉపాధ్యాయులు ఝాన్సీ గారు,రమాదేవి గారు,అవిల గారు,చంద్ర శేఖర్ గారు, ప్రసాద్ గారు పాల్గొన్నారు. షాబాద్ మండల్ జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ జగదీష్ కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేశారు.

## నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, నవంబర్ 22, ప్రజా పాలన :ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ ఒకే చోట లభించే విధంగా ప్రభుత్వం చేపట్టిన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణంలో భాగంగా జిల్లాలోని నస్పూర్లో చేపట్టిన నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ బి. రాహుల్తో కలిసి నస్పూర్లో నిర్మాణంలో ఉన్న నూతన కలెక్టరేట్ భవనంలో నిర్మితమవుతున్న సమావేశ మందిరం, కలెక్టర్ చాంబర్, క్యాంపు కార్యాలయం, వివిధ శాఖలకు కేటాయించబోవు కార్యాలయ గదులను పరిశీలించి గుత్తేదారుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా కార్యాలయ పనులను పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని రోడ్డు-భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం భవన నిర్మాణంలో కొనసాగుతున్న విద్యుత్, పైప్ లైన్, నీటి సరఫరా, ఆవరణ ఇతరత్రా పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ వైపు నోటీసులు...మరో వైపు అక్రమ నిర్మాణాలు

హైదరాబాద్, నవంబబర్ 22, :కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అడ్డు అదుపు లేకుండా పోతోంది. నిబంధనలను ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా ఆదనపు అంతస్థుల నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. అక్రమ నిర్మాణాలను గుర్తించి అధికారులు నోటీసులు జారీ చేసినా, దర్జాగా భవన నిర్మాణాలు కనిపించకుండా తెరలు కట్టుకుని యథేచ్ఛగా నిర్మాణాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఇందుకు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధుల అండదండలు మెండుగా ఉండటం తోనే అక్రమార్కుల ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయనే విమర్శలు వెల్లువెత్తున్నాయి.కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా, ఏఎస్ రావు నగర్, చర్లపల్లి, హెచ్ బీ కాలనీ, మల్లాపూర్ డివిజన్ల పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సెల్లార్ల కు అదనపు అంతస్తులకు, కమర్షియల్ సెట్టర్ల కు నిర్మాణదారుల నుంచి భారీగా ముడుపులు అందడం వల్లే సర్కిల్ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. దీంతో అంతులేని అక్రమ నిర్మాణాలకు కాప్రా సర్కిల్ అడ్డాగా మారుతోందా.. సర్కిల్ పరిధిలోని పట్టణ ప్రణాళికా విభాగం లో అవినీతి పెట్రోగిపోతోంది. కాప్రా, పద్మశాలి టౌన్ షిప్, వంపుగూడ, చర్లపల్లి, జమ్మిగడ్డ తదితర ప్రాంతాల్లో స్పెషల్ టాస్క్ ఫోర్స్, న్యాక్ వంటి బృందాల పర్యవేక్షణ కొరవడడంతో అక్రమ నిర్మాణదారులు చెలరేగిపోతున్నారు. కొందరు బిల్డర్లు తమకున్న పలుకుబడిని ఉపయోగించుకుని ఇటు అధికారులను, ఆటు ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకుని తమ ఇష్టానుసారంగా బరితెగింపులకు పాల్పడుతున్నారు. నివాస నిర్మాణ అనుమతులు పొంది ఏకంగా సెల్లార్, ఆదనపు అంతస్తులతో పాటు పెంట్ హౌజ్‌లతో వ్యాపార సముదాయాలను నిర్మిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక్కో కాలనీలో వదుల సంఖ్యలో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడక పోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏఎస్ రావు నగర్ ప్రధాన రహదారి పక్కనే ఆదనపు అంతస్తుల నిర్మాణం పూర్తయినా, కాప్రా వంపుగూడ సమీపంలో విచ్చల విడిగా ఆదనపు అంతస్థుల నిర్మాణాలు చేపట్టినా అధికారులు మాత్రం నోటీసులిచ్చామని చెబుతూ చేతులు దులుపుకుంటున్నారు. కమర్షియల్ షెటర్లు, సెల్లార్, ఆదనపు అంతస్తుల నిర్మాణాలకు రూ. లక్షల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు వసూళ్లకు పాల్పడుతూ వారికి వత్తాసు పలుకుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను ఆదిలోనే అడ్డుకుని కూల్చివేయాల్సిన స్పెషల్ టాస్క్ ఫోర్స్, న్యాక్ వంటి బృందాలు పత్తా లేకుండా పోవడంతో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. కాప్రా డివిజన్ రెయిన్ బో కాలనీలోని పార్కు స్థలానికి ఎసరు పెట్టి దర్జాగా బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టిన.. అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. కాప్రా వంపుగూడ సాయినువు కాలనీలో అనుమతులు లేకుండా వెలుస్తోన్న ఆదనపు అంతస్తుల నిర్మాణానికి అధికారులు నోటీసులు జారీ చేసినా, సదరు నిర్మాణదారులు యథేచ్ఛగా తెరచాటున నిర్మాణ పనులను జోరుగా సాగిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల అంతర్యమేమిటని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. మల్లాపూర్ డివిజన్ శివ హోటల్ ఎదురుగా ఉన్న మొబైల్ షాప్ వెనుక వెలుస్తున్న నిర్మాణానికి అనుమతులకు ఎలాంటి పొంతన లేకున్నా అధికారులు పట్టించుకోక పోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇక్కడి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఆహ్లాదకర భరితంగా వనభోజనం



నవంబర్ 22 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో నాయి బ్రాహ్మణు ఆధ్వర్యంలో వన భోజన సందర్భంగాఎంతో ఆనందంగా ఆహ్లాదభరితంగాఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యదర్శి "ఆలేటిసత్యనారాయణ" ఆధ్వర్యంలో జరిగిన వనభోజన కార్యక్రమంలో,జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు తూముల నాగభూషణం , ఖమ్మం టౌన్ అధ్యక్షులు నంద్యాలనరసింహారావు , కార్యదర్శులు మాదారపు హరి, కార్యక్రమం మధిర మండల అధ్యక్షులు ఆదిమూలం పుల్లారావు, కార్యదర్శిపొన్నవెల్లి అప్పారావు,గౌరవ సలహాదారులు లింగంపల్లి అప్పారావు, . ఎర్రుపాలెం మండల అధ్యక్షులు వేములపల్లి శంకర్ గారుపాల్గొన్నారు. ఈ కార్యక్రమం మధిర పట్టణ నా యి బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు ఓగిరాల వాసు " టౌన్ కార్యదర్శికాపారపుబాలాజీ,మరియుకమిటీ సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహకరించిన ప్రతి కుటుంబ సభ్యులందరికీ టౌను అధ్యక్ష కార్యదర్శులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## మంత్రి మల్లారెడ్డి బంధువు ఇంట్లో సోదాలు..

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి మల్లారెడ్డి నివాసంలో సోదాలు చేశారు. ఆ తర్వాత మహేందర్‌రెడ్డి, భద్రారెడ్డి, రాజశేఖర్ నివాసాల్లో తనిఖీలు చేపట్టారు. పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు.

**మంత్రి మల్లారెడ్డి సమీప బంధువు ఇంట్లో రూ. రెండు కోట్లు..**

అయితే తాజాగా సుచిత్రలోని మంత్రి మల్లారెడ్డి సమీప బంధువు త్రిశూల్ రెడ్డి ఇంట్లో ఈ ఉదయం ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. త్రిశూల్ రెడ్డి ఇంట్లో రూ. రెండు కోట్ల నగదు సీజ్ చేశారు. నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్‌గా తృశూల్ రెడ్డి ఉన్నారు. ఆ కాలేజీని ఆయనే నిర్వహిస్తున్నారు.పన్ను ఎగవేతకు సంబంధించి పూర్తి స్థాయిలో తనిఖీలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. బాలానగర్ రాజుకాలనీలో క్రాంతి బ్యాంక్ చైర్మన్ రాజేశ్వర్ రావు ఇంట్లో ఐటి శాఖ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. క్రాంతి బ్యాంక్‌లో మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ లావాదేవీలు గుర్తించారు అధికారులు.

**మెడికల్ సీట్లు అమ్ముకున్నారనే..**

మెడికల్ కాలేజీలో మెనేజ్‌మెంట్ కోటా సీట్లను కోట్ల రూపాయలకు అమ్ముకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వాటికి సంబంధించి ఐటీ లెక్కలపై అధికారులు ఆరాతీస్తున్నారు.

**ఐటీ ఎటాక్స్‌లో కోట్ల రూపాయలు..**

ఐటీ ఎటాక్స్‌లో కోట్ల రూపాయలు దొరకడం కలకలం రేపుతోంది. మల్లారెడ్డి సమీప బంధువు త్రిశూల్ ఇంట్లో రెండు కోట్ల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు మల్లారెడ్డి తనయుడు మహేందర్‌రెడ్డి సన్నిహితుడు రఘునాథ్‌రెడ్డి ఇంట్లో 2కోట్ల 80వేల రూపాయలు సీజ్ చేశారు.

**గంగుల కమలాకర్ టార్గెట్‌గా..**

అంతకుముందు మంత్రి గంగుల కమలాకర్ టార్గెట్‌గా ఆయన ఇళ్లు, కార్యాలయాలపై ఏకకాలంలో ఐటీ, ఈడీ సోదాలు జరిపింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన గ్రానైట్ వ్యాపారుల ఇళ్లు, కార్యాలయాలపై మెరుపు దాడులు చేశారు. గ్రానైట్ ఎగుమతుల్లో భాగంగా ఆయా సంస్థలు అక్రమాలకు పాల్పడుతున్నాయన్న ఆరోపణలతో 8 సంస్థలకు నోటీసులు జారీ చేశాయి. ఆ తర్వాత ఎటాక్ చేశాయి. మునుగోడు ఉప ఎన్నిక ముగిసిన వెంటనే దాడులు జరగడం పెద్ద చర్చకు దారితీసింది.

**తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరులపై..**

మరో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరులు, ఆయన పీఏను ఈడీ విచారణకు పిలిచింది. చికోటి ప్రవీణ్ క్యాసినో కేసుకి సంబంధించి వారికి నోటీసులు జారీ చేసి విచారించింది. క్యాసినో ఆడేందుకు వెళ్లిన సమయంలో మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై ఈడీ ఆరాతీసింది. అలాగే నగదు డిపాజిట్లకు సంబంధించిన విషయాలపైనా పలు ప్రశ్నలు అడిగినట్టు తెలుస్తోంది.

## కన్నీటిపర్యంతమైన బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

పట్టిస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ దుర్మార్గాలను గ్రహించిన కేంద్రం గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు మంజూరు చేస్తూ... నిధులు దారి మళ్లకుండా చర్యలు తీసుకుంటుంటే... దానిని కూడా టీఆర్ఎస్ తప్పుపడుతోందని ఆయన ఆరోపించారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను చిప్ప చేతికిచ్చి అడుక్కునే స్థాయికి కేసీఆర్ దిగజార్చారని బండి సంజయ్ విమర్శించారు. ప్రస్తుతం ఏటా రూ.30 వేల కోట్ల వడ్డీ చెల్లిస్తున్నారని, కేసీఆర్‌కు మళ్లీ అవకాశమిస్తే... మరో 5 లక్షల కోట్ల రూపాయల అప్పు చేస్తారని బండి సంజయ్ చెప్పారు. కేసీఆర్ పాలన బోర్డు తిప్పేసిన ఫైనాన్స్ సంస్థ మాదిరిగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. టీఆర్ఎస్‌ను ఓడించేందుకు సిద్ధమని, యుద్ధానికి బీజేపీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని బండి సంజయ్ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు కాంగ్రెస్, కమ్యూనిస్టులతో పాటు అన్నీ పార్టీలు టీఆర్ఎస్‌తో కలిసి పని చేసేందుకు సిద్ధమవుతున్నాయన్నట్లు కేసీఆర్ సంకేతాలు పంపుతున్నారని బండి సంజయ్ చెప్పారు.

## ఆరోగ్యవంతమైన జీవితానికి ఆక్సిజన్ ఎంతో అవసరం: జిల్లా పరిషత్ సీఈవో అప్పారావు



బోనకల్, నవంబర్ 22, ప్రజా పాలన ప్రతినిధి: మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం అని ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షిస్తే భావితరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని జడ్పీ సీఈఓ అప్పారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముష్టికుంట్ల, చిరునోముల గ్రామాలలోని ఎన్ఎస్పి కాలువ అంచున హరితహారం లో భాగంగా వేసిన బండ్ ప్లాంటేషన్ ను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఆరోగ్యవంతమైన జీవితానికి ఆక్సిజన్ ఎంతో అవసరం అని చెట్ల వల్లనే మనకు స్వచ్ఛమైన గాలి లభిస్తుందని అన్నారు.. పర్యావరణ పరిరక్షణకు హరితహారం ఎంతో ప్రాముఖ్యమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బోడేపుడి వేణుమాధవ్, ముష్టికుంట్ల చిరునోముల సర్పంచ్ లు షేక్ బి జాన్ బి,ములకారపు రవి, పంచాయతీ కార్యదర్శి బంధం అర్జున్, ఉపాధిహామీ, పంచాయతీసిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన



మధిర రూరల్ నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) మండలంలోని వంగవీడు ప్రాథమికోన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం కేంద్ర బృందం పరిశీలించింది. కేంద్ర బృంద సభ్యులు ప్రసాద్, మాధవరావు పాల్గొని మధ్యాహ్న భోజన మెనూ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజన రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య పాల్గొని ఈ పాఠశాలను సందర్శించి తొలి మెట్టు అమలు తీరును, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఉత్తరప్రదేశ్లో అంబేద్కర్ విగ్రహన్ని కూల్చివేయడాన్ని ఖండిస్తున్నాం



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 22 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఉత్తర ప్రదేశ్ లో అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చివేయడాన్ని సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంపై క్రమబద్ధంగా కొనసాగుతున్న కాల్చివేత, విద్యాంశం ఇది అన్నారు. ఈ విద్యాసం దళిత వర్గాలపై అగ్రవర్ణాల వారు జరుపుతున్న దాడుల నుండి దళిత వర్గాలపై నిరంతరం పెరుగుతున్న దౌర్జన్యాల నుండి విడదీయరానిధిగా భావించాలన్నారు. ఇది అగ్రవర్ణ కులాలు అధికారిక ప్రోత్సహంతో దేశమంతటా అంబేద్కర్ విగ్రహాలు తమ చిహ్నాలను దళితులు ప్రతిష్టించుకుంటున్న తరుణంలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యలను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్య శక్తులన్నీ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏబీఎన్ జిల్లా అధ్యక్షులు పెందుర్ రాజేష్,సభ్యులు తిరుపతి, అనిల్, మల్లేష్ లు పాల్గొన్నారు.

ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 23, నవంబరు 2022

# భారత్ ముంగిట ప్రపంచం

ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థికవ్యవస్థల కూటమి అయిన జీ-20కి మన దేశం సారథ్యం వహించనున్నది. అంతర్జాతీయ వ్యవహారాలపై భారత్ ప్రభావం ఇతోధికమయ్యేందుకు ఇది దారితీయనున్నదనడంలో సందేహం లేదు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచీ అంతర్జాతీయరంగంలో భారత దేశ ప్రాధాన్యత పెరిగింది. ప్రపంచంలో జీడీపీ రీత్యా ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గానూ, కొనుగోలు శక్తి రీత్యా మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగానూ భారత్ గుర్తింపు పొందింది.అందుకే జీ-20కి భారత్ సారథ్యం వహించనున్నదని తెలిసిన నాటి నుంచీ ప్రపంచ దేశాల్లో ప్రధాని మోదీ నాయకత్వం పట్ల ఉత్సుకత పెరిగింది. ఇటీవల ఇండోనేషియాలో లాంఛనంగా జీ -20 సారథ్యం స్వీకరించిన సందర్భంగా అంతర్జాతీయ శాంతి, ప్రపంచ దేశాలు ఒక కుటుంబంగా వ్యవహరించాల్సిన ఆవశ్యకత గురించి మోదీ చెప్పిన విషయాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. భారత దేశం జీ-20 సారథ్యం చేపట్టిన తర్వాత భారత్%--%అమెరికా సంబంధాల్లో గుణాత్మక మార్పు రాబోతుందని, ప్రపంచ దేశాలపై దీని ప్రభావం ఎంతో ఉంటుందని అమెరికా వైట్ హౌజ్ ఉన్నతాధికారి జాన్ ఫైనర్ వ్యాఖ్యానించడం గమనార్హం. ప్రపంచంలో ఒక సుస్థిర వాతావరణం ఏర్పడేందుకు అమెరికా సరైన భాగస్వామికోసం ఎదురు చూస్తోం దని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తో కలిసి జో బైడెన్ ఈ భాగస్వామ్యం నిర్వహించనున్నారని ఆయన చెప్పారు. ఇండోనేషియాలో జరిగిన జీ-20 దేశాల సమావేశంలో ఉక్రెయిన్‌పై రష్యా దాడి, అణ్వస్త్ర అంశాలతో పాటు అనేక అంశాలపై ఒక ఏకాభిప్రాయాన్ని సాధించి సంయుక్త ప్రకటనను జారీ చేయడంలో ప్రధాని మోదీ కీలకపాత్ర పోషించిన విషయాన్ని అమెరికాయే గుర్తు చేసింది. ప్రపంచాన్ని సంక్షోభాలు, సమస్యలు చుట్టు ముట్టిన సమయంలో భారత్ అత్యంత కీలకమైన జీ-20 కూటమికి నాయకత్వం నిర్వహించడం అంత సులభం కాదని, అది కత్తి మీదసాములాంటిందని ప్రధానమంత్రికి తెలుసు. 'ఎన్ని ప్రతికూల పరిస్థితులున్నా కమలం వికసిస్తుంది' అని మోదీ ఆ సమావేశంలో ప్రకటించారు. ఆనంద దాయకమైనవిషయం ఏమిటంటే భారతీయ జనతా పార్టీ ఎన్నికల చిహ్నమైన కమలం జీ-20కి కూడా చిహ్నం కావడం. భారతీయ సంస్కృతికి, వసుధైక కుటుంబకం అన్న భావనతో అందరినీ కలుపుకుపోవడానికి కమలం చిహ్నం గాబట్టే జీ-20 దేశాలు ఆ చిహ్నాన్ని అంగీకరించాయి. 'మనదంతా ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్' అని మోదీ ఈ లోగోను ఆవిష్కరించిన సందర్భంగా ప్రకటించారు. 'కమలం ఒక చిహ్నం కాదు, ఒక సందేశం, మన నరాల్లో ప్రవహిస్తున్న ఒక భావోద్వేగం, మన ఆలోచనల్లో ఇమిడిపోయిన ఒక దీక్ష. మన పౌరాణిక వారసత్వానికి ప్రతిబింబం, మన విశ్వాసం, మన మేధోశక్తికి దర్పణం' అని కమలం ప్రాధాన్యతను మోదీ ప్రకటించినప్పుడు ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయాయి. ఇంత లోతైన అర్థం ఉన్న లోగో జీ-20 దేశాలకు ఎప్పుడూ లేదు.అంతర్జాతీయ రంగంలో ఆధిపత్యం కోసం తలపడుతున్న అగ్ర రాజ్యాల మధ్య సమన్వయం ఏర్పర్చి సమతుల్య పరిస్థితులను ఏర్పర్చడమే తన ధ్యేయ మని మోదీ ప్రకటించారు. ఈ సవాల్ ను అవకాశంగా మార్చుకునేందుకు భారత్ సర్వసన్నద్ధంగా ఉన్న దని ఆయన మాటలతో అర్థమవుతోంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ప్రపంచంలో అగ్రదేశాలన్నీ ఈ యుద్ధ విరమణ కోసం రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై అనేక రకాల ఒత్తిళ్లు తీసుకువచ్చాయి. పుతిన్ ఏ ఒత్తిళ్లకూ లొంగలేదు. ఆ తర్వాత మోదీ స్వయంగా పుతిన్‌తో పలుమార్లు మాట్లాడారు. ప్రపంచంలో ప్రస్తుత పరిస్థితులు యుద్ధానికి తగినవి కావని, అంతటా శాంతి నెలకొల్పడం మన కర్తవ్యమని మోదీ ఆయనకు చెప్పారు. మోదీ మాటల్ని పుతిన్ వ్యక్తిగతంగా తీసుకోలేదు. ఆయుధాలు, ఇంధన రంగంలో భారత్, రష్యాల మధ్య పరస్పర సన్నిహిత సంబంధాలు ఏమాత్రం చెక్కు చెదరలేదు. పుతిన్ తో స్నేహ సంబంధాలు కొనసాగిస్తూనే ఆయనను యుద్ధ విరమణ చేయగల శక్తి మోదీకే ఉన్నదని అమెరికాతో అనేక దేశాలకు తెలుసు. ఉక్రెయిన్‌లో యుద్ధ విరమణ చేయించడమే కాదు, పర్యావరణ కార్యాచరణ, ఇంధన భద్రత, కొవిడ్ లాంటి సమస్యలు మళ్లీ వచ్చినప్పుడు ఎదుర్కొనేందుకు బలమైన ప్రజారోగ్య వ్యవస్థలు నెలకొల్పడం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను వేగవంతం చేయడం, ద్రవ్యోల్బణం, అనేక దేశాల్లో నెలకొన్న ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోవడంలో భారత్ జీ-20 సారథిగా కీలక పాత్ర పోషించనున్నది. 'భారత దేశం ప్రజాస్వామ్యానికి తల్లి వంటిది. మొదటి ప్రపంచం, మూడో ప్రపంచం అంటూ ఏమీ లేవు, ఉన్నదంతా ఒకే ఒక ప్రపంచం' అని మోదీ ఉద్ఘాటించారు. 1990లో తూర్పు ఆసియాలో ఆర్థిక సంక్షోభం ఏర్పడిన నేపథ్యంలో అంతర్జాతీయ ఆర్థిక సుస్థిరతను ఏర్పర్చుకునేందుకు జీ-20ను స్థాపించారు. అమెరికా, రష్యా, బ్రిటన్, ఆస్ట్రేలియా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, కొరియా, సౌదీ అరేబియా వంటి ప్రముఖ దేశాలు ఈ కూటమిలో ఉన్నాయి. రాను రానూ అంతర్జాతీయ ఆర్థికసహకారంలో జీ-20 కీలక పాత్ర పోషించడం ఆరంభించింది. అంతర్జాతీయ జీడీపీలో 85 శాతం జీ-20 దేశాలనుంచే వస్తుంది. ప్రపంచ వర్తకంలో 75శాతం జీ-20 దేశాల ద్వారానే జరుగుతుంది. ప్రపంచంలో మూడింట రెండో వంతు జనాభా ఈ దేశాల్లోనే ఉన్నారు. ఈ కారణాల రీత్యా జీ-20కి భారత్ సారథ్యం వహించడం అంటే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అత్యధిక భాగానికి సారథ్యం వహించడం లాంటిదే. డిసెంబర్ 1 నుంచి జీ-20కి సారథ్యం వహించడం ప్రారం భించిన తర్వాత భారత దేశంలో అనేక ప్రాంతాల్లో 32 వేర్వేరు రంగాల్లో 200 కీలక సమావేశాలు జరుగుతాయి. సభ్య దేశాల అధ్యక్షులు, ప్రధానమంత్రులు, ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్లు ఈ సమావేశాల్లో పాల్గొంటారు.ఇంతటి అత్యున్నత స్థాయి సమావేశాలు మన దేశంలో ఏడాది పొడవునా జరగడం మనకు గర్వకారణం అని అధికార వర్గాలు అంటున్నాయి. ఇవాళ ప్రపంచ దేశాలన్నీ దాదాపు ఒకే విధమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఏ దేశ సమస్యలూ ఇతర దేశాల సమస్యలకు భిన్నమైనవి కావు. అందువల్ల కలిసి కట్టుగా సమస్యలను పరిష్కరించుకోవడం, ఆర్థిక, దౌత్యపరమైన సంబంధాలను పెంపొందించుకోవడమే మన సమస్యలకు సరైన పరిష్కారం. ఈ ఇచ్చిపుచ్చుకునే ధోరణి మూలంగా భారత్‌కు ఎనలేని ప్రయోజనాలు చేకూరుతాయి. ఇండోనేషియాలో జరిగిన జీ-20 దేశాల సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక దేశాల అధినేతలతో చర్చలు జరిపారు. ఇటీవల బ్రిటన్ కు ప్రధాని అయిన భారత సంతతికి చెందిన రిషి సునాక్ కూడా మొట్టమొదటి సారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలుసుకున్నారు. 'ఏక్ మజ్‌బూత్ దోస్తీ (ఒక శక్తివంతమైన స్నేహం)' అని రిషి సునక్ తమ సమావేశం గురించి ట్వీట్ చేస్తే 'భారత్, బ్రిటన్ సంబంధాలకు ఒక సజీవ వంతెన' అని ప్రధానమంత్రి మోదీ ట్వీట్ చేశారు. ఈ పరస్పర స్పందనలే మోదీ నేతృత్వంలోని భారత్ ప్రాధాన్యానికి తార్కాణం. 2024లో మరో సారి బిజెపిని మూడో సారి అధికారంలోకి తెచ్చే లోపే భారత్‌కు అంతర్జాతీయ సారథ్యం లభించడం మోదీ ఇంటా, బయటా విజయాలను సాధించగలరని నిరూపించింది.

# చరిత్ర మరచిన పరాక్రమం 'ఝల్కారీ'



భారతదేశ చరిత్రలు తిరగేస్తే అణగారిన కుల సమూహాల మహిళలు, మగవారు కనిపించరు. అణగారిన కులాల మహిళల త్యాగాలు, బలిదానాలు, చరిత్ర అంచుల్ని కూడా చేరని వివక్షల కారణంగా భారత ప్రథమ స్వాతంత్ర్య యుద్ధంలో ఆంగ్లేయులతో వీరోచిత పోరాటం చేసిన వీరాంగన ఝల్కారీ బాయి 1857 తిరుగుబాటు చరిత్రకు అందకుండా పోయింది. హిందూ అగ్రకుల మగాధిపత్య సమాజం కారణంగా బ్రిటీష్ సైన్యంతో తలపడని, ఎదుర్కొని ఝాన్సీరాణి లక్ష్మీబాయి వీరవనితగా చరిత్రలో నిలిస్తే, ప్రాణాలు పణంగా పెట్టి యుద్ధం చేసిన వీరనారి ఝల్కారీబాయి దళిత కులానికి చెందిన కారణంగా చరిత్రలో లేకుండా పోయింది. 1857 తిరుగుబాటును అణచివేసిన అర్ధ శతాబ్ది విజయోత్సవ సభలను బ్రిటీష్ ప్రభుత్వం లండన్ లో జరుపుకున్న సందర్భంలో, దానికి పోటీగా లండన్‌లో ఉన్న నాటి భారత యువత 1857 విప్లవ చరిత్రను 'యాద్గార్ దివస్' పేరిట వేడుకగా జరుపుకున్నది. దీనికి నాయకత్వం వహించిందీ, తర్వాత 'ది ఇండియన్ వార్ ఇండిపెండెంట్' రాసినది వీరసావర్కార్. ఆ వేడుక సందర్భంలో రాణి లక్ష్మీబాయిని ఈ యువకులు 1857 తిరుగుబాటు వీరనారిగా, విప్లవరాణిగా గౌరవిస్తూ ఆట పాటలతో సభలు జరుపుకున్నారు. తర్వాత జవహర్ లాల్ నెహ్రూ తన 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' పుస్తకంలో ఝాన్సీరాణిని ఆదర్శంగా చిత్రించారు. బి.ఎల్.వర్మ, సుభద్ర కుమారి చౌహాన్, సుందర్ లాల్ వంటి సాహిత్యకారులు తమ రచనల్లో ఆమె వీరత్వాన్ని కొనియాడారు. ఆ తర్వాత పాఠ్య పుస్తకాల్లో, చరిత్ర పుస్తకాల్లో, అకాడమీల్లో ఆమెను వీర పోరాట వనితగా చిత్రిస్తూ ప్రభుత్వం విస్తృత ప్రచురణలు కొనసాగించింది. కానీ 1857 తిరుగుబాటులో అనేకమంది దళిత మగవాళ్ళు, మహిళలు బ్రిటీష్ సైన్యాలను ఎదురొడ్డి చేసిన వీరోచిత విప్లవ పోరాటాలు, ప్రాణత్యాగాలు జాతీయోద్యమ చరిత్రలో కనిపించవు. ఈ వివక్షను గ్రహించిన దళిత యువత 1960 తర్వాత 1857 తిరుగుబాటులో అణగారిన కులాల చరిత్రలను వెలికి తీయడం, పరిశోధించి రాయడం మొదలుపెట్టింది. అట్లా అనేక చారిత్రాత్మక దళిత నాయకులు, నాయకురాళ్లని, వారి పోరాటాలను, స్వరాజ్యం కోసం వారి బలిదానాలను బైటకు తెచ్చారు. అట్లా మట్టిపొరల నుంచి బైటకి తీసిన వాళ్ళలో ఝల్కారీబాయి, ఉదాదేవి, మాతాదీన్ భంగి, చెత్రంజాతవ్, బల్లూరామ్ మెహతర్, బంకే చమేర్ వీర పాసీలు ప్రముఖులు. వీరి చరిత్రలు, చరిత్ర పుస్తకాల్లో కీర్తింపబడుతున్న ఆధిపత్య కులాల కన్నా ఉన్నతమైనవి, ఆదర్శమైనవి. వీరి చరిత్రలు పుస్తకాల్లో లేకున్నా స్థానికంగా ప్రజల నోళ్ళలో కథలుగా, పాటలుగా ప్రసిద్ధి పొందుతున్నవి. సావర్కార్ తన పుస్తకంలో ప్రచురించినట్లు ఝల్కారి బాయి ఝాన్సీరాణికి దాసి కాదు. ఝల్కారీబాయి ఝాన్సీలక్ష్మీభాయి ఏర్పాటు చేసిన మహిళా సైన్యంలో కమాండర్. ఝల్కారీబాయి 22 నవంబర్ 1830లో బుందేల్ ఖండ్ ఝాన్సీలోని భోజలా గ్రామంలో పుట్టింది. తల్లి దనియా, తండ్రి మాల్ చంద్ కోరి కులానికి చెందినవారు. చిన్ననాడే తల్లి చనిపోతే తండ్రి అన్నీ తానై పెంచాడు. తండ్రికి ఒక్కటే సంతానంగా ఉన్నందున అల్లారు ముద్దుగా పెంచాడు. ఝల్కారీ బాయి పశువులు కాసేందుకు అడవికి పోయేది. పన్నెండేండ్ల వయస్సులో అడివిలో పులి పశువుల మీద పడితే పశువులను కాపాడేందుకు పులితో తలపడి చంపింది. ఇంకేముంది! పన్నెండేండ్ల ఆడపిల్ల పులిని వేటాడి చంపిన వార్త ఆ చుట్టుపక్కల మారు మోగింది. ఈ వార్త ఝాన్సీరాణి లక్ష్మీబాయి దాకా చేరింది. ఆమె సైన్యంలో సైని కుడిగా ఉన్న పూరన్ కుటుంబానికీ చేరింది. అట్లాంటి వీరత్వం ఉన్న అమ్మాయిని కోడలుగా చేసుకోవాలి అని పూరన్ తల్లి ఇష్టపడింది. ఝల్కారీబాయి వివాహము సైనికుడు పూరన్‌తో జరిగింది. పూరన్ కుటుంబం ఝాన్సీ కోటకు దగ్గరగా ఉన్న 'నయాపూరా' బస్తీలో నివసించేది. ఆ కుటుంబం బట్టలు నేసే పేదరిక 'కోరి' కులానికి చెందినది. పూరన్ సైన్యంలో చేరి కుస్తీ, కత్తిసాము, తుపాకీ, ఫిరంగులు పేల్చడం, గుర్రపు స్వారీ నేర్చుకున్నాడు. ఝల్కారీ అప్పుడప్పుడు సైనికుడైన భర్తతో రాజ్ మహలుకు వెళ్ళేది. ఝల్కారీ రూపురేఖలు చూసిన ఝాన్సీలక్ష్మీబాయి 'ఈమె అచ్చు నా లాగానే ఉంద'ని ఆశ్చర్యపోయింది. ఆమెను ఎట్లయినా మహిళా సైనిక దళంలో చేర్చుకోవాలనుకున్నది. భర్త పూరన్ ప్రోత్సాహం, ఆమెకు స్వతహాగా ఉన్న ఆసక్తితో ఝల్కారీ బాయి భర్త దగ్గర గుర్రపుస్వారీ, కత్తియుద్ధం, మల్లాయుద్ధం, ఫిరంగులు పేల్చడం, బాణ విద్యలు నేర్చుకున్నది. సైనికుడైన భర్త పూరన్, ఝాన్సీరాణి లక్ష్మీబాయి ప్రోత్సాహంతో యుద్ధ నైపుణ్యాలు ఒంటబట్టించుకున్న ధీర వనిత ఝల్కారీబాయి. ఒక అంటరాని 'కోరి' కులం దళిత మహిళ మహిళా సైనిక దళానికి నాయకురాలుగా ఎదగడం సాధారణ విషయం కాదు. ఝల్కారీ తో పాటు బరీషన్, మోతీబాయి జూహీ, సుందర్, ముందర్, కాశీబాయి లాంటి అనేక మంది మహిళలు ఆమెను ఆదర్శంగా చేసుకొని సైన్యంలో చేరింద్రు.బ్రిటీష్ గవర్నరు జనరల్ ఆజ్ఞతో 1854లో (మార్చి 7) ఝాన్సీ రాజ్యం ఆంగ్లేయుల పాలనలో కలుపబడింది. అట్లా కలుపబడిన రాజ్యాన్ని తిరిగి సాధించిన కొన్నాళ్లకే మరలా బ్రిటీష్ సైన్యాలు కోటను సమీపిస్తుంటే, వారిని పారదోలదానికి మహిళా సైన్యం యుద్ధానికి సన్నద్ధమైంది. ఝాన్సీ రాణికి రక్షణ కల్పించాలంటే ఝాన్సీ రాజ్యాన్ని కాపాడుకోవాలి అని ఝల్కరీ బాయి తన తోటి మహిళా సైనికురాళ్లకు చెప్పి ఉత్తేజితుల్ని చేసింది. ఆ మహిళా సైనికులు తుపాకులున్న వాళ్ళు తుపాకుల్ని పేల్చారు, లేని వాళ్లు ఇటుకల్ని విసురుతూ తెల్ల వాళ్ళ మీద దాడి చేశారు. పూరన్, ఝల్కారీబాయి బ్రిటిష్ సైనికుల్ని శవాలుగా చేశారు. కానీ తెల్లవాళ్లు ఝాన్సీ కోటను చుట్టూ ముడుతూన్నపుడు ఝాన్సీ రాణికి నమ్మకస్థురాలు, దగ్గరి మనిషి అయిన ఝల్కారీబాయి రాణిని సురక్షిత ప్రాంతానికి పంపించే ఆలోచన చేసింది. ఎందుకంటే రాణి రక్షణ బాధ్యత మహిళా కమాండరుగా ఝల్కారి పైనే ఎక్కువ ఉంది. ఈ ఆలోచనకు ఆమె దగ్గరి మిత్రులు, స్నేహితులు సమ్మతించారు. ఒక దిక్కు బ్రిటిష్ సైన్యాలు కోట ద్వారాలను ఆక్రమించుకుంటుంటే ఝల్కారీ, పూరన్‌లు భీకర యుద్ధంలో ఉండి సైన్యాన్ని ముందుకు నడిపిస్తున్నారు. ఇంకోవైపు 1857 తిరుగుబాటు విప్లవకారుడని పుస్తకాల్లో పేరున్న తాంతియా తోపే బ్రిటీష్ సైన్యాన్ని ఎదిరించలేక పారిపోయాడు. ఝాన్సీరాణి లక్ష్మీబాయి కూడా తన దత్త పుత్రుడిని వీపున కట్టుకొని రాత్రివేళ గుర్రంపై కూర్చొని ఝాన్సీకోటకు దండంబెట్టుకొని నమ్మకమైన సైనిక పటాలంతో ఉత్తర భారతం వైపు వెళ్ళిపోయింది ఏప్రిల్ 4, 1858లో.ఝాన్సీ రాణి వెళ్ళిపోయేదాకా బ్రిటిషు వాళ్లను ఏమార్చడానికి, కాలయాపన వ్యూహంతో ఝల్కారి బాయి 'చర్చలకు సిద్ధమా' అనే వర్తమానం పంపింది. ఝాన్సీరాణి పేరుతో, ఝాన్సీ రాణి దుస్తులు ధరించి, ఝాన్సీరాణి రూపురేఖలున్నందువల్ల బైటవారెవరూ గుర్తు బట్టలేదు. ఝాన్సీరాణి రక్షణకు తానే ఝాన్సీరాణి అని బ్రిటిష్ వాళ్ళతో తలపడింది ఝల్కారీబాయి. ఆ యుద్ధంలో ఝల్కారీ భర్త పూరన్ వీర మరణం పొందాడు. ఝల్కారీ కత్తి విసుర్లకు, చతురతకు ఆంగ్లేయులు అబ్బురపడినారు. ఆమె వందలాది ఆంగ్లేయులను కత్తికో కండగా చంపింది. హఠాత్తుగా ఆమె గుండెల్లో ఒక దొంగ దెబ్బ దిగితే, కిందపడే లోపే ఆమె శరీరం తూటాల జల్లెడ అయింది. ఒక వీరనారిగా అమరత్వం చెందింది. ప్రముఖకవి మాతాప్రసాద్ అన్నట్లు భారత ప్రథమ స్వాతంత్ర సంగ్రామంలో మహిళా యోధురాలిగా ఝల్కారీబాయి బ్రిటిష్ సైన్యంతో పోరాడిన స్ఫూర్తి బుందేల్ ఖండ్ దళిత సమాజానికే కాదు, దేశంలోని మహిళా సమాజానికే గొప్ప గౌరవం. ఝాన్సీరాణి ఒక మగధీరుడిలాగా బ్రిటిష్ సైన్యానికి వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందినదని అనేక సాహిత్యాలు, చరిత్రలు వచ్చినాయి. ఆ అబద్ధపు చరిత్రను ఇప్పటికీ కొనసాగిస్తున్నారు.ఝల్కారీ బాయి చరిత్ర దేశమంతా ఝాన్సీలక్ష్మీ బాయి చరిత్రలాగా విస్తరించకపోవడం కూడా వివక్షే. కానీ ఝల్కారీ వీరత్వాన్ని చూసిన బ్రిటిష్ గవర్నరు జనరల్ ఒకరు భారత మహిళల్లో ఒక్క శాతమైనా ఝల్కారిబాయిలా పోరాడి ఉంటే మేము ఎప్పుడో పారిపోవాల్సి వచ్చేదని జూన్ 4, 1858 లో డైరీలో రాసుకోవటాన్ని బట్టి, ఆమె దేశభక్తి, శక్తి యుక్తులు దేశానికి, మహిళలకు ఎంత ఆదర్శమో తెలుస్తుంది. అట్లాంటి సైనికురాలికి, సైనిక కమాండర్ కి చరిత్రలో దక్కాల్సిన గుర్తింపు, గౌరవాలు దక్కలేదు.

# ఒకర్ని మెప్పించాలనీ..




ఒకర్ని మెప్పించాలనీ..
ఇంకొకర్ని నొప్పించకూడదనీ..
ఇక్కడ ఏమీ రాయలేను!

కానీ...!

న్యాయం కోసం నిలబడి
కలబడి కొట్లాడే జనం మనిషి కోసం
ఏదైనా రాయాలి.


దేనికోసం అయితే మనం
కట్టుబడి ఉంటామో
అది తొంబై శాతం మంది
భవిష్యత్తై ఉండాలి.

అందుకే నేను
నా ఆలోచనల సంఘర్షణలను
నా గోడపై రాస్తూనే ఉంటా...

అదే..!
కోట్ల మంది దళిత సామాజిక వర్గాలకు
భవిష్యత్తు అయిన
యస్ సి రిజర్వేషన్ల వర్గీకరణ.
వర్ధిల్లాలి చమందకృష్ణ మాదిగ
నాయకత్వం
"చిరుగూరి నాగరాజు మాదిగ."

**వినుకొండ ఎమ్మార్పీఎస్**
**ఎంఎస్పి : నియోజకవర్గ ఇన్చార్జి**

# మనిషంటూ లేనిచోట



అతను నాతో మాట్లాడాల్సింది

నేనైనా అతనితో మాట్లాడాల్సింది
మాటల్లేనపుడే కదా మనుషులు
మౌనంలోకి జారిపోతారు
లోలోపలి అఖాతాల్లోకి
కూరుకుపోతారు
ఎవరో ఒకరు మాట్లాడాల్సింది

మాటలతోనే కదా
తనచుట్టూ ఒక ప్రపంచముందని
తనకోసం పరితపించే
తనకంటూ మిగిలిన
ఒకానొక ప్రపంచముందని తెలిసేది

ఏకాంత ద్వీపమై
ఆలోచనల అలలతో
తన లోపలి తీరం
కొద్ది కొద్దిగా గుండె కోతకు
గురవుతున్నపుడు

మాట్లాడాల్సింది

దిగులు పొగ
తన హృది అంతా పరుచుకుని
ఊపిరాడక మనసంతా
ఉక్కిరిబిక్కిరవుతున్నపుడు
తప్పక మాట్లాడాల్సింది

చీకటిగదిలో ఆరిపోతున్న దీపం వంక
తదేకంగా చూస్తూ గడుపుతున్న
అతని గదితో ఎవరైనా మాట్లాడాల్సింది
నేనో నువ్వో అతనో ఆమో
ఎవరో ఒకరు తప్పక మాట్లాడాల్సింది

మాట్లాడటానికో
మనిషంటూ లేనిచోట
అతను శాశ్వతంగా
మౌనంలోకి జారిపోవటం
ఎంత విషాదం

**చిత్తలూరి**

## బోనకల్ మండల విద్యాశాఖ అధికారిగా వై.ప్రభాకర్



మధిర నవంబర్ 22 ప్రజాపాలన ప్రతినిధి బోనకల్ మండలం ఎం ఈ ఓ గా పదనపు బాధ్యతలు చేపట్టిన వై ప్రభాకర్ మధిర మండలం ఎంఈఓ గా పనిచేస్తున్న వై ప్రభాకర్ ఇప్పటికే ఇంచార్జ్ ఎంఈఓ గా ఎర్రుపాలెం మండలం లో కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీనితోపాటు బోనకల్ మండలం ఎంఈఓ శ్రీమతి ఇందిరా జ్యోతి, లాంగ్ లీవ్ పై యూఎస్ వెళ్తున్న సందర్భంలో బోనకల్ మండలం విద్యాశాఖ అధికారిగా వై ప్రభాకర్ నియమిస్తూ ఖమ్మం జిల్లా డీఈవో యాదయ్య గారి చే 22-11-2022 నుండి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 22 నవంబర్ ప్రజాపాలన : అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ మండలంలోని అధికారులందరితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో జరుగున్న అభివృద్ధి పనులు మరింత మెరుగుపడాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలన్నారు. “మీతో నేను” కార్యక్రమంలో గ్రామాల్లోని అత్యవసర సమస్యలు వెంటనే పరిష్కరించడం జరుగుతుందని, దీర్ఘకాలిక సమస్యలకు ఒక్కొకటిగా పరిష్కారం చేసేలా కృషి చేద్దామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలందిస్తున్న అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్ లు, ఐకేపీలు పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు విఓఎ లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ర్యాగింగ్ జోలికి పోకుండా అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై తేజావత్ కవిత





బోనకల్ ,నవంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మంగళవారం పోలీస్ డిపార్ట్మెంట్ , కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ నళినిశ్రీ అధ్యక్షతన యాంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తేజావత్ కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఎస్సై కవిత కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ర్యాగింగ్ వలన కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన శిక్షలు గురించి వివరించారు. విద్యార్థులు ర్యాగింగ్ జోలికి పోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు .ఈవ్ టీజింగ్,లైంగిక వేధింపులు,ఆన్లైన్లో అపరిచితుల ద్వారా జరిగే వేధింపులు ,సైబర్ క్రైమ్ గురించి వివరించారు. వీటికి గురైన విద్యార్థులు ఎవరైనా తమకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి జీవితంలో పైకి రావాలని కోరారు . ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది, ప్రభుత్వ కళాశాల సిబ్బంది, ఎస్ .ఎస్ .ఎస్.,పి.ఓ. రామకృష్ణ , అధ్యాపకులు జోనాథన్ బాబు, ప్రసాద్ బాబు, శ్రీనివాసరావు, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చేవెళ్ల నుంచి కొంగరకలాన్ కలెక్టర్ కార్యాలయం వరకు బస్ సర్వీసులు నడపాలి



చేవెళ్ల నవంబర్ 22 (ప్రజాపాలన): చేవెళ్ల నుండి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం కొంగరకలాన్ వరకు నూతన బస్సు సర్వీసు ప్రారంభించాలని సిపిఎం పార్టీ చేవెళ్ల డివిజన్ ఇంచార్జ్ అల్లి దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ చేవెళ్ల నుండి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం కొంగరకలాన్ వరకు బస్సు సర్వీసు ప్రారంభం కోసం జిల్లా మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు చొరవ చూపాలని అన్నారు చేవెళ్ల నుండి చాలామంది పేదలు, విద్యార్థులు కలెక్టర్ కార్యాలయంలో ఏదన్నా పని ఉన్న బస్సులు లేక వెళ్లలేక పోతున్నారని కారు ఉంటే తప్ప కలెక్టర్ కార్యాలయం కి వెళ్లలేకపోతున్నారని సామాన్యులు పేదవాళ్లు వేల రూపాయలు ఖర్చు పెట్టుకొని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లలేకపోతున్నారు కాబట్టి వెంటనే చేవెళ్ల నుండి కలెక్టర్ కార్యాలయానికి బస్సు సర్వీసు ప్రారంభించాలని ప్రభుత్వానికి ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు

## స్వామిఅయ్యప్ప దేవాలయంలో మండల పూజలలో అన్నదానం పాల్గొన్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్



మధిర రూరల్ నవంబర్ 20 (ప్రజా పాలన ప్రతినిధి) మధిర పట్టణంలోని అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో మంగళవారం నాడు జరిగిన ఉదయాస్తాం పూజలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ దంపతులు పాల్గొని. స్వామివారి 15వ మండల పూజల్లో భాగంగా ఆలయంలో ఈ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ మన మధిరలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 15 మండల పూజలో భాగంగా స్వామి అయ్యప్ప దేవాలయంలో ఉదయాస్త పూజలు పాల్గొనటం శుభదినంగా అయ్యప్ప మాలాదారుల తో పూజ చేసుకోవటం మా అదృష్టంగా భావిస్తూ స్వామి అయ్యప్ప దేవాలయం కార్తీక మాసంలో దేవాలయంలో స్వాములకు భిక్షా సద్ది ఏర్పాటు చేసి మన మధిర ఏరియా అయ్యప్ప స్వాములు ఇలాంటి కార్యక్రమం చేయడం ఆలయ దేవస్థానం వారికి అభినందనలు తెలుపుతూ అందరికీ స్వామి అయ్యప్ప దేవుని కృపకు పాతులు అవుతారని వారు తెలిపారు. అనంతరం ఈరోజు అన్నదాత అయ్యప్ప స్వామి భక్తులకు కళ్యాణ్ పుల్లారావు లక్ష్మి దంపతులు , మాలధారులకు వారు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ



అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రతి ఒక్కరూ అన్నదానాలు చేయాలన్నారు ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప శివ గోపయ్య స్వామి గోవిందా భవాని మాలదారులకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు మా కుటుంబం సభ్యులతో ఈ కార్తీకమాసం మంగళవారం నాడు స్వామి అయ్యప్ప దేవాలయంలో అన్నదానం చేయటం స్వామి అయ్యప్ప దీవెనలు అందరికీ ఉండాలని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చలవాది శ్రీనివాస్ ధర్మారావు అర్చకులు గురుస్వామి బత్తుల శ్రీనివాసరావు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ చెరుపల్లి శ్రీధర్ మైనీడి జగన్మోహన్ రావు పుల్లారావు అప్పారావు వంకాయ నాగేశ్వరావు బాబు మేడ వెంకటేశ్వరావు పుల్లారావు అప్పారావు భక్తులు అయ్యప్పలు స్వాములు తదితరులు పాల్గొన్నారు

## వ్యక్తిగత క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలకు హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):విద్యార్థులు వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన పుస్తక పఠనం వంటి వాటిని అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. నాంపల్లిలోని అరోరా కాలేజీలో నిర్వహించిన ఆలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ సీఇఓ ఖ్యాతి తో కలిసి ఆయన ప్రసంగించారు. కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా గ్లోబలైజేషన్ కారణంగా ప్రపంచమే కురు గ్రామంగా మారిపోయిందని ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పద్ధతుల పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. నైతిక విలువలతో కూడిన విద్య బుద్ధులను విద్యార్థులకు అందించడం ద్వారా మంచి సమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు కోసం రూపొందించిన డివిడిని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రధోఫ్ చంద్ర పట్నాయక్, వైస్ ప్రిన్సిపల్ సుష్మా చౌదరి హెచ్వోడీలు దీపిక విజయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీని శక్తివంతంగా తీర్చి దిద్దుతానన్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 22ప్రజాపాలన ప్రతినిధి:సంస్థాగతంగా తిరుగులేని శక్తిగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డి త్వరలో కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాలు అరవైలక్షల మంది సబ్యులతో తెలంగాణలో తిరుగులేని శక్తి టిఆర్ఎస్ పార్టీ ఎదిగిందని జిల్లా టిఆరని అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మండలాలు, మున్సిపల్ టిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులతో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమావేశమెవారు. టిఆర్ఎస్ కార్యకర్తల బలగాన్ని సుశిక్షితులైన సైనికులుగా తీర్చినిదే పనిని సంస్థాగతంగా పార్టీ ప్రారంబించిందని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి పట్ల టిఆర్ఎస్ నిబద్ధతకు భంగం కలిగించడానికి తెలంగాణ వ్యతిరేకశక్తులు కుతంత్రాలు పన్నుతున్నాయని చెప్పారు. కుట్రలు, కుతంత్రాలకు భయపడే తత్వం తెలంగాణ ప్రజల రక్తంలోనే లేదని అన్నారు. తెలంగాణ ప్రజల గొంతుకగా టిఆరెస్ పార్టీ ఎల్లప్పుడు ముందంజలోనే ఉంటుందని వివరించారు. ఇటీవల జరిగిన పార్టీ సమావేశంలో భవిష్యత్ కార్యాచరం, ప్రణాళికలు, సవాళ్లపై అధినేత కేసిఆర్ స్పష్టంగా దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. టిఆరస్ పార్టీ ఏకాగ్రతను, తెలంగాణ అభివృద్ధిని దెబ్బతీసే శక్తులకు తెలంగాణలో స్థానంలేదనే విషయం అనేక ఎన్నికలల్లో స్పష్- -మైందని చెప్పారు. ప్రజలకోసం నివాయితీగా పనిచేయడమే ధ్యేయంగా ముందుకు సాగుదామని వాస్తవాలను ప్రజలు గమనిస్తూనే ఉంటారని అన్నారు. కామాలలో వెంటనే సమావేశాలు జరిపి ముఖ్య కార్యకర్తల వివరాల తో జీవితాలు సిద్ధంచేయాలని త్వరలోనే కార్యకర్తలతో బోసల వారిగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, యాచారం మండల పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్ ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, కొత్త కిషన్ రాడ్, మున్సిపల్ అధ్యక్షు - లు కొప్పు జంగయ్య, సిద్దంకి కృష్ణారెడ్డి తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షుడు, అమరేందర్ రెడ్డి, భవదీయు ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకటరెడ్డి, జంబుల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలోపారిశుధ్యంపై 16వ వార్డు స్పెషల్ డ్రైవ్



మధిర నవంబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి) మధిర మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డుల్లో రోజుకు ఒక వార్డులో పారిశుద్ధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయాకర్, కమీషనర్ అంబటి రమాదేవి తెలిపారు. దీనిలో భాగముగా మంగళవారం నాడు 16వ వార్డులో పర్యటించి పారిశుధ్యం, తడి చెత్త, పొడి చెత్త, వీధి దీపాలు, మంచినీటి సరఫరా తదితర విభాగాల పని తీరుపై వార్డు లోని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. తడి చెత్త-పొడి చెత్త వేరు చేయుటపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని నాగసులోచన, మున్సిపల్ మేనేజర్ రవీందర్, వార్డ్ ఇంచార్జ్ లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు రక్తదాన అవగాహన సదస్సు





చౌటుప్పల్, నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నీ నలంద డిగ్రీ కళాశాలలో ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ చైర్మన్ మురళి బోదుల ఆధ్వర్యంలో రక్త దాన అవగాహన సదస్సు నిర్వహించారు. రక్తదానమనేది ప్రాణాలను కాపాడుతుంది రక్తదానంపై అవగాహన పెంచుదాం అవసరమైనవారికి సమయానికి రక్తం అందుబాటులో వుండేలా చూద్దామనీ ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ చైర్మన్ మురళి బొదుల తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నివ్య హాస్పటల్ డాక్టర్ లోకేష్ విచ్చేసి రక్తదానం ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. డాక్టర్ లోకేష్ ను కళాశాల అధ్యాపకులు కట్టెల లింగాస్వామి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం నివ్య హాస్పిటల్ %వీణ% మల్లేష్ (మణికంఠ మెడికల్) ఇట్టి కార్యక్రమానికి ప్రోత్సాహకంగా వారి హాస్పిటల్ లో ఉచితంగా బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం వైద్యులు లోకేష్ మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడంద్వారా ఇతరుల ప్రాణం కాపాడడమంటే మానవాళికి సేవ చేసనట్టేనని,ఒక ఆరోగ్యమైన వ్యక్తి తనకు 65 సంవత్సరాల వయస్సు వచ్చేంతవరకూ రక్తాన్ని దానం చేయవచ్చని, ప్రతి మనిషి మూడు నెలలకు ఒకసారి అంటే సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరుకు శివ, రిజ్జు, నాగరాజు, రాజేష్, కసిం, చరణ్, సాయి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ నూతన దుకాణాల సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్



రాయికల్, నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి):రాయికల్ పట్టణ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆంజనేయ స్వామి నీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, 59 లక్షల రూ.ల, టి.యు.ఎఫ్.ఐ. డి.సి. నిధులతో నిర్మించిన ఆలయ షాపింగ్ కాంప్లెక్స్ మరియు ధ్యాన మందిరం ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా :సంజయ్ కుమార్ అనంతరం రాయికల్ పట్టణానికి చెందిన 16మంది లబ్ధిదారులకు సి.ఎం. సహాయ నిధి ద్వారా మంజూరైన 5లక్షల27 వేల రూ.ల చెక్కులను లబ్దిదారులకు అందజేసిన తరువాత ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జగిత్యాలను జిల్లా గా చేసి రాయికల్ ను మున్సిపల్ గా మార్చి రాయికల్ అభివృద్ధికి 25 కోట్లు రూ.లు మంజూరు చేశామని, నేడు రాయికల్ అభివృద్ధి కళ్ళకు కనిపిస్తుంది. సీ.ఎం సహాయ నిధి నిరుపేదలకు వరం అని,అనారోగ్యం తో శస్త్ర చికిత్సలు చేసుకొని ఆర్థికంగా నష్టపోయిన ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మోర హనుమండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,ఆలయ ఛైర్మెన్ ఎనగందుల సత్యనారాయణ, పాక్స్ ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు ఇంతియాజ్,కొల శ్రీనివాస్,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,పట్టణ,మండల పార్టీ నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం



మణుగూరు (ప్రజా పాలన.): ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం కోసం తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు వరం. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని దానిలో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తో పాటు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి మణుగూరు వంద పడకల ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ను ప్రారంభించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి సాదించారన్నారు. జిల్లా కలెక్టర్ మణుగూరు స్పెషల్ ఆఫీసర్ గా దొరకడం నిజంగా ప్రజల అదృష్టం అన్నారు. గ్రామాల్లోని పి హెచ్ సి లలో కూడా సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. అతి త్వరలోనే డయాలసిస్ సెంటర్ ను కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వైద్య సేవల్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో మణుగూరు జెడ్పిటిసి పోషం నరసింహారావు డాక్టర్లు తదితరులు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిబ్బంది ఆరోగ్యమే ఆర్టిసి లక్ష్యం: ఆర్టీసీ డిపో మేనేజర్ దేవదానం



మధిరనవంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధిఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్యమే సంస్థ ప్రధాన లక్ష్యమని మధిర ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ దేవదానం పేర్కొన్నారు తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మధిర ఆర్టీసీ డిపో లో ఆర్టీసీ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ రూరల్ ఎస్సై నరేష్ ఏరియా ఆస్పత్రి వైద్యులు అనిల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా దేవదానం మాట్లాడుతూ 17 రకాల వైద్య పరీక్షలను ఆర్టీసీ ఉద్యోగులకు మూడు రోజులపాటు దశలవారీగా చేయటం జరుగుతుందన్నారు. డిపోలో పనిచేస్తున్న 248 ఆర్టీసీ ఉద్యోగులకు 50 మంది హయ్యర్ బస్ డ్రైవర్లకు ఉచిత వైద్య పరీక్షలు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సుప్రియ పాల్గొన్నారు


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |
| ఎల్.వెంకట్ | - | మందమర్రి | - | 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | - | కేతనపల్లి | - | 9701844456 |
| సాయిబాబు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9603149645 |
| ఎన్.బండయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| ఊదిరి మహేష్ | - | చౌటుప్పల్ | - | 9550941419 |
| జి.అర్జున్ | - | శంకరపట్నం | - | 7386777544 |
| ఎం.యాదయ్య | - | చేవేళ్ల నియోజకవర్గం | - | 8328236516 |
| ఎం.మురళీ | - | షాబాద్ | - | 9989770468 |


## ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులను కలిసి వినతిపత్రం అందజేత

**కౌన్సిలర్ కవాడి శ్రీలత అనిల్ కుమార్**



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 22ప్రజాపాలన ప్రతినిధి:కరాడి శ్రీలత అనిల్ కుమార్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ వారి ఆధ్వర్యంలో ఉమార్ ఖాన్ గూడ మరియు అనేక కాలనీలలో నెలకొన్నటువంటి కరెంటు సమస్యలపై స్థానికంగా నెలకొన్న అనేక విషయాలపైన ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారికి వినతి పత్రం ఇవ్వడంతో సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీలత అనిల్ కుమార్ కౌన్సిలర్ మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా స్థానికన్నుగా నెలకొన్న అటువంటి అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు అలాగే కాలనీవాసులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళను నిర్వహిస్తామని అధికారులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు శ్రీశైలం, మాజీ అధ్యక్షులు బండారు దానయ్య, పండుగల రాము, నల్ల బాల్ రెడ్డి, తూల శంకరయ్య గౌడ్, శ్రీకాంత్ రెడ్డి మరియు స్థానిక నాయకులు పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధిలో మధిరను అగ్రగామిగా నిలుపుతా!: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర రూరల్ నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతిని ధి) మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఇల్లూరు,వంగవీడు గ్రామాల్లో వలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పల్లె ప్రగతి కార్యక్రమం చేపట్టి గ్రామాల్లో ఉన్న సమస్యలను, గుర్తించి,అవి పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మధిర నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేసిందిన్నారు. ప్రతి గ్రామంలో ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, అంతర్గత సిసి రహదారులు, నిర్మించటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, దళిత బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు లాంటి అనేక పథకాలు ఇతర రాష్ట్రాల్లో సైతం అమలు చేస్తున్నారంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పతనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్ రెడ్డి ఎంపీపీ మెండెం లలిత మాజీ మార్కెట్ కమిటీ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరావు మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, చావా వేణు తాళ్లూరి హరీష్ బాబు కూనా నరేందర్ రెడ్డి అబ్బూరి రామన్ జల్లేపల్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో నంది వనపర్తి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 22ప్రజాపాలన ప్రతినిధి : మంగళవారం రోజున నందివనపర్తి గ్రామంలో కామినేని హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధి గా గ్రామ సర్పంచ్ శ్రీమతి కంబాలపల్లి ఉదయశ్రీ విచ్చేసి శిబిరన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామస్తులందరు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు మా గ్రామానికి విచ్చేసి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న వైద్య బృందానికి కామినేని వైద్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అఖిల్ , కార్యదర్శి శ్యామసుందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు ఆర్టీసీ బస్సులు నడపాలని డిపో మేనేజర్ కు వినతిపత్రం



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 22ప్రజాపాలన ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఇబ్రహీంపట్నం నుంచి ఆర్టీసీ బస్సులు నడపాలని బండలేమురు మాజీ సర్పంచ్ పోచమోనీ కృష్ణ కోరారు. ఈ మేరకు ఈరోజు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల నగరంలో ఉన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని కొంగర గ్రామం ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో నూతన భవనాన్ని నిర్మించి ప్రారంభించి కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఈ కార్యాలయం ఇబ్రహీంపట్నం ప్రాంతంలో నిర్మించడం ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉంది. నగరంలో ఉన్న నప్పుడు తమ సమస్యలపై జిల్లా కలెక్టర్ ను వివిధ జిల్లా శాఖల అధికారులను కలిసి సమస్యలను చెప్పుకోవ డానికి పోయిరావలంటే నాన్న తంటాలు పడాల్సి వచ్చేది అన్నారు. ఇప్పుడు కలెక్టర్ ఆఫీసు దగ్గరలోకి రావడం మంచిదని అన్నారు. ఇప్పుడు నూతన కలెక్టర్ కార్యాలయానికి పోవాలంటే రవాణా సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులపాలవుతున్నారు. ఇబ్రహీంపట్నం డివిజన్ ప్రాంతంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ ఆఫీస్ కు పోవాలంటే ఇబ్రహీంపట్నం వచ్చి అక్కడ నుండి బొంగులూరు గేట్, ఔటర్ రింగ్ రోడ్డు పోయి కలెక్టర్ ఆఫీస్ కు పోవాలంటే ఎలాంటి రవాణా సౌకర్యం లేదు. నడిచిపోవలసిన పరిస్థితి వస్తుంది. కావున ప్రజల సౌకర్యార్థం ఇబ్రహీంపట్నం డిపో నుంచి ప్రతి గంటకు ఒక బస్సును కలెక్టర్ ఆఫీస్ వరకు నడిపించాలని కోరుతున్నాను. ఇబ్రహీంపట్నం నుండి కలెక్టర్ ఆఫీస్ కు బస్సులు వేస్తే ప్రజలకు మేలైన రవాణా సౌకర్యం కల్పించిన వారవుతారని అన్నారు. కావున వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సులను నడిపించాలని కోరుతున్నట్లు చెప్పారు.

## టీఆర్ఎస్ నేత బండారి లక్ష్మారెడ్డి జన్మదిన పోస్టర్ విడుదల



మేడిపల్లి, నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ నియోజకవర్గం టీఆర్ఎస్ కెవి ఆటో యూనియన్ అధ్యక్షులు వి మారయ్య ఆధ్వర్యంలో బండారి లక్ష్మారెడ్డి చేతిల మీదుగా ఆయన జన్మదిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్, ఉప్పల్ నియోజకవర్గ ఆటో యూనియన్ సభ్యులు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో అగ్నివీర్ వాయు అవగాహన కార్యక్రమం



జగిత్యాల, నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో అగ్నివీర్ వాయు సేనలో విద్యార్థులను యువ విద్యార్థులను రిక్రూట్ చేసుకోవాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం చేపట్టిన అగ్నివీర్ సైన్యంలో చేరడానికి అవగాహన కార్యక్రమాన్ని ఇన్చార్జి ప్రిన్సిపల్ జి చంద్రయ్య ఏర్పాటు చేసినారు. జి చంద్రయ్య మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక మంది యువకులు దేశ సేవలో ముందుండాలని అగ్ని వీర్ వాయిసేనలో చేరి దేశభక్తిని, శౌర్యాన్ని చాటాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్ని వీర్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ పడాల తిరుపతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మసురుర్ సుల్తానా, ఎగ్జామినేషన్ కంట్రోలర్ డాక్టర్ ఏ శంకరయ్య, డాక్టర్ కే కిరణ్ మై, రాపర్తి శ్రీనివాస్, రహీం, సంఘీసు సత్యం, జి మానస, రజిని, అనంతరావు, లక్ష్మణ్, బత్తుల నరసయ్య, ఎదునూరి నవీన్, జోష్ణ, జమున, మాధవి, సునీత, రమేష్, భాగ్యలక్ష్మి, సంగీత అశ్విత, సురేష్, వీణ, తదితర అధ్యాపకులు, 300 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


## రూ 20 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన



మేడిపల్లి, నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి):బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ శ్రీ సాయి ఎంక్లేవ్ యందు రూ 20 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు స్థానిక కార్పొరేటర్ చీరాల నరసింహతో కలిసి మేయర్ సామల బుచ్చిరెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో తెరాస సీనియర్ నాయకుడు కొత్త రవి గౌడ్, కాలనీ అధ్యక్షుడు శివ ప్రసాద్, కార్యదర్శులు మహిపాల్ రెడ్డి, సురేష్ (పెంటా రెడ్డి కాలనీ )కోశాధికారి కామరాజు, కాలనీ పెద్దలు శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్వర్లు, అంజయ్య, కృష్ణ, 28వ డివిజన్ అధ్యక్షుడు సంతోష, అధ్యక్షురాలు భార్గవి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమా, కాలనీ మహిళమనులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ధర్నా

**మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్**



వికారాబాద్ బ్యూరో 22 నవంబర్ ప్రజా పాలన : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ధర్నా నిర్వహించనున్నామని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మల్కాజ్గిరి ఎంపీ రేవంత్ రెడ్డి ఆదేశాలమేరకు ఈ నెల 24వ (గురువారం ) తేదీన వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని ఎంఆర్ఓ ఆఫీస్ ల ముందుకు మండల కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## ఇంటి స్థలాలకై... రామోజీ ఫిలిం సిటీ ముట్టడి



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 22ప్రజాపాలన ప్రతినిధి: కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితంగా 2007లో రామోజీ ఫిలిం సిటీలో సర్వే నెంబర్ 189 మరియు 203లో దాదాపు 600మందికి పైగా పేదలకు ఇంటి స్థలం సర్టిఫికెట్ ఇచ్చారు. కానీ నేటికీ పోసిషన్ ఇవ్వడం లేదు. కాబట్టి రేపు 23వ తేదీ బుధవారం ఉదయం 9.00గంటలకు రాయపోల్ గ్రామం నుంచి పాదయాత్ర రామోజీ ఫిలిం సిటీ వరకు ఉంటుంది . కాబట్టి లబ్దిదారులు అందరూ ఈ పాదయాత్రలో పాల్గొనాలని కోరుకుంటున్నాము. అలాగే రామోజీ ఆధీనంలో ఉన్న మిగతా ప్రభుత్వ భూమిని కూడా స్వాధీనం చేసుకుని పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలి. ఈకార్యక్రమానికి జాన్ వెస్లీ (సీపీయం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు), కాడిగళ్ళ భాస్కర్ (సీపీయం జిల్లా కార్యదర్శి), సామెల్ (సీపీయం జిల్లా కార్యవర్గ సభ్యులు), సీహెచ్ జంగయ్య (సీపీయం మండల కార్యదర్శి) ఇతర ముఖ్య నాయకులు అందరూ పాల్గొంటున్నారు.ఇంటి స్థలాల సాధనకై జరిగే ఈకార్యక్రమంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు భూపోరాట కమిటీ సమన్వయకర్త పి జగన్ పిలుపునిస్తున్నాము.

# జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అసలు ఏం జరుగుతుంది: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల, నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ కు చెందిన అవుల మల్లేశ్వరి బాలింత మృతిచెందడం తో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఏరియా ఆస్పత్రికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల ఏరియా ఆస్పత్రి, మాతా శిశువు ఆస్పత్రి మధ్య సమన్వయం కొరవడిందని అన్నారు. మాతా శిశు ఆస్పత్రికి వైద్యులను పిలిపించి సేవలు అందించే అవకాశం ఉన్నా ఏరియా ఆస్పత్రికి పంపిస్తుండడం తో బాలింతలు ఇన్ఫెక్షన్ బారిన పడుతున్నారు అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన సమీనాకు ఆపరేషన్ చేయాలని సర్జన్ చెబుతుండగా, గతంలోని పుండు వద్ద ఇన్ఫెక్షన్ తగ్గటానికి మరికొన్ని రోజులు ఆగాలంటూ గైనకాలజిస్ట్ చెబుతుండటం వైద్యుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనపడుతోందని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు పెంపొందించెందుకు క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది ఒత్తిడి చేసి గర్భిణులను ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చుతున్నా ఆ మేరకే ఆస్పత్రిలో వైద్య సేవలు అందించడంలో సమన్వయం కరువైంది అన్నారు. ఎండి ఫిజిషియన్ ఆస్పత్రిలో అందుబాటులో లేకపోవడంతో జగన్నాథ్ పూర్ కు చెందిన మల్లేశ్వరిని ఏరియా ఆస్పత్రికి తరలించడం తో ఇన్ఫెక్షన్ తో మృతి చెందింది అన్నారు. కనీసం ఎక్స్రే, వెంటిలేటర్ కూడా అందుబాటులో లేకపోవడంతో బాలింతలను ఏరియా ఆస్పత్రికి తరలిస్తున్నారు అన్నారు. రెండు ఆస్పత్రుల నిర్వహణ, సమన్వయ లోపం తో ఏం జరుగుతోందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది. ప్రసవం కోసం మాతా శిశు ఆస్పత్రిలో చేరిన రాయికల్ మండలం రామోజీ పేటకు చెందిన రచన పరిస్థితి విషమించగా, గాంధీ ఆస్పత్రి లో చేరగా రికవర్ అయింది అన్నారు. ప్రసవం కోసం మాతా శిశు ఆస్పత్రిలో చేరి ప్రసవం తర్వాత ముగ్గురు బాలింతలు మృతి చెందడం తో మూడు కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు. జగిత్యాల మండలం అంబర్ పేటకు చెందిన రజిత, పొలాసకు చెందిన కోండ్ర రమ్య, రాయికల్ మండలం జగన్నాథ పూర్ కు చెందిన అవుల మల్లేశ్వరి బాలింతలు మృతి చెందడం పరిస్థితికి అద్దం పడుతోంది అన్నారు. అస్పత్రికి అనుబంధంగా మెడికల్ కళాశాల ఏర్పాటుతో వైద్య సేవలు మెరుగవ్వాల్సి ఉండగా, ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు గతంలోకన్నా రోజు రోజుకు దిగజారుతున్నాయి అన్నారు. మాతా శిశు ఆస్పత్రికి వెళ్లిన వారిని అక్కడ పూర్తి స్థాయిలో సౌకర్యాలు లేకపోవడంతో, ఏరియా ఆస్పత్రికి తరలిస్తున్నారు. మాతా శిశు ఆస్పత్రిలో 24 గంటలు స్త్రీ వైద్య నిపుణురాలు అందుబాటులో ఉండాలి అన్నారు. ఒకసారి ఆస్పత్రిలో చేరిన గర్భిణులకు, ప్రసవం అనంతరం ఎటువంటి సమస్యలు తలెత్తినా అక్కడే సేవలు అందించాలి అన్నారు.

## ఎమ్మెల్యే సండ్రాను సన్మానించిన మువ్వా మురళీ..



తల్లాడ, నవంబర్ 22 (ప్రజా పాలన న్యూస్): సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యను టిఆర్ఎస్ నాయకులు మువ్వా మురళి సన్మానించారు. మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రానికి హాజరైన ఎమ్మెల్యేని ఆయన శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించారు. మువ్వా మురళి ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కేతినేని చలపతి, గ్రామ సర్పంచ్ తెళ్ళూరి కృష్ణయ్య పాల్గొన్నారు.

## సాయిబాబాకాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి: కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి



మేడిపల్లి, నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ డివిజన్ సాయిబాబా కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కార్పొరేటర్ అధికారులతో కలిసి కాలనీలో విస్తృతంగా పర్యటించారు.కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, లో ఓల్టేజి సమస్య పరిష్కారం కోసం నూతనంగా ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు.త్వరలోనే కాలనీలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్టుగా ఈ సందర్భంగా మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు రజనీకాంత్ రెడ్డి ,సత్యనారాయణ, మున్సిపల్ డిఈ నిఖిల్ రెడ్డి, ఎఈ వసంత, శానిటేషన్ అధికారి చందన,ఎస్ ఎస్ మహేశ్వర్ రెడ్డి ,సాయిబాబా కాలనీ అధ్యక్షులు అంజి రెడ్డి ,దేవి రెడ్డి ,రత్నం ,సుమన్ శర్మ ,సత్తి రెడ్డి, బిక్షపతి ,జంగ రెడ్డి ,నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కందిమళ్ళ పద్మ. నాల్గో వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు..



పాలేరు నవంబర్ 22 ప్రజాపాలన ప్రతినిధి: నేలకోండపల్లి మండల కేంద్రం లోని వాసవి భవన్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నేలకోండపల్లి మాజీ ఉప సర్పంచ్,మరియు నేలకోండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సెక్రటరీ. కంది మళ్ళ హరి సతీమణి కందిమళ్ళ పద్మ, నాలుగవ వర్ధంతి. కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఖమ్మం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, భూక్యా చిన్న నాయక్,జెర్రపోతుల సత్యనారాయణ,అనంతు సత్యనారాయణ, పగిడికత్తుల సుదర్శన్,గట్టిగుండ్ల విజయ్,లంజపల్లి వీరబాబు,ధనవత్ సంతోష్,గట్టిగుండ్ల నాగరాజు,తిరుపతిరావు,అనంతు మనోజ్,తదితరులు పాల్గొన్నారు..

# మైలార్దేవరంపల్లిలో బస్సు కోసం విద్యార్థుల ధర్నా



వికారాబాద్ బ్యూరో 22 నవంబర్ ప్రజా పాలన : కోటపల్లి నుండి వికారాబాద్ కు వచ్చే ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో నిండు గర్భిణిలా వస్తున్నదని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సు పాసులు కలిగిన విద్యార్థులు విద్యాలయాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాలయాలకు ఆలస్యంగా వెళితే ఫస్ట్ పీరియడ్ పాఠాలు నష్టపోవలసి వస్తుందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. వికారాబాద్ డిపో మేనేజర్ కు పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న పాపాన పోవడం లేదని విచారం వ్యక్తం చేశారు. అష్ట కష్టాలు పడి బస్సులో ఎక్కేందుకు ప్రయత్నిస్తే కండక్టర్ డ్రైవర్లచే తిట్ల దండకం వినాల్సి వస్తుందని బాధను వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని మైలార్ దేవరంపల్లి గ్రామంలో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్రధాన రహదారిలో ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ధర్నాతో వికారాబాద్ టు కోటపల్లి, కోటపల్లి టు వికారాబాద్ రాకపోకలు కొనసాగించే బస్సులు సుమారుగా మూడు గంటల పాటు స్తంభించాయి. ధర్నాలో పాల్గొన్న విద్యార్థులు వికారాబాద్ డిఎం డౌన్ డౌన్. నడపాలి నడపాలి మైలార్ దేవరంపల్లి టు వికారాబాద్. వికారాబాద్ టు మైలార్దేవరం పల్లి వరకు బస్సును విద్యాలయాల సమయాలలో రాకపోకలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. మైలార్ దేవరంపల్లి గ్రామానికే చెందిన సుమారు 150 మంది విద్యార్థులు బస్ పాస్ హోల్డర్లు ఉన్నారని చెప్పారు. కోటపల్లి నుండి వికారాబాద్ కు వచ్చే బస్సులో వెళ్లాలంటే సాధ్యం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ డిపో మేనేజర్ స్థానిక ఎమ్మెల్యే అధికారులు స్పందించి మైలార్దేవరంపల్లి గ్రామ విద్యార్థుల బాధలను అర్థం చేసుకుని పరిష్కరించాలని కోరారు. విద్యార్థుల ధర్నాకు మద్దతుగా బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఇంటెంట అరుణ్ సంబంధిత కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. వికారాబాద్ పట్టణ సిఐ టంగుటూరి శ్రీను మైలార్దేవరంపల్లి లో ధర్నాలో పాల్గొన్న విద్యార్థులకు నచ్చజెప్పి వారి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా సద్దుమణిగింది. అనంతరం మైలార్దేవరం పల్లి గ్రామ సర్పంచ్ ఆలంపల్లి తిరుపతిరెడ్డి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని వికారాబాద్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. వెంటనే డిపో మేనేజర్ మహేష్ కుమార్ స్పందించి ఉదయం సాయంకాలంలో బస్సు నడిపేందుకు అంగీకరించారు.

## దివ్యాంగులకు ఆటల పోటీలు



వికారాబాద్ బ్యూరో 22 నవంబర్ ప్రజా పాలన : అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 24, 25 తేదీలలో రెండు రోజుల పాటు స్త్రీ, పురుషుల దివ్యాంగులకు స్థానిక బ్లాక్ గ్రౌండ్స్ లో ఉదయం11:00 గంటల నుండి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి లలితా కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల వారు జూనియర్లుగా, 17 సంవత్సరాల నుండి 54 సంవత్సరాల వారు సీనియర్లుగా రెండు విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆమె తెలియజేశారు. దృష్టి, వినికిడి, శారీరక, మానసిక, వికలాంగులు ఆటల పోటీలలో పాల్గొనవచ్చని ఆమె తెలిపారు. రన్నింగ్, షాట్ పుట్, చెస్, క్యారమ్స్, వీల్ చైర్స్ జావలిన్ త్రో, ట్రై సైకిల్ రేస్ లాంటి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. ఇట్టి ఆటల పోటీలలో మొదటి రెండో స్థానం సాధించిన వారికి రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఆటల పోటీలలో జిల్లాకు చెందిన దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## నర్సరీల నిర్వహణలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు: జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ




వికారాబాద్ బ్యూరో 22 నవంబర్ ప్రజా పాలన : హరితహారంలో భాగంగా వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని కద్చర్ల గుట్టపై, ఫిల్టర్ బెడ్ వద్ద గల నర్సరీలను అలాగే ప్రశాంత్ నగర్ ( మహావీర్ ఆస్పత్రి ) వద్దగల పట్టణ ప్రకృతి వనాలను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే హరితహారంకు అవసరమైన మొక్కలు అందించేందుకు నర్సరీలలో విరివిగా మొక్కలు పెంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నర్సరీల నిర్వహణలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, మున్సిపల్ రెవెన్యూ అధికారి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



చౌటుప్పల్, నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో 11 వరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కొండా సాయిగౌడ్ వసుంధర దంపతుల వారి పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు వారికి అష్ట అయిశ్వర్యాలు అయిారు ఆరోగ్యాలు ప్రసాదించాలని అయ్యప్పస్వామి ని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్, తొర్పునూరి నర్సింహ్మా, మహేష్ గౌడ్, కళ్లెం నాగరాజు గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, చోవ్వాజు మల్లేష్ చారి, ఐతగొని శ్రీను, దేశగోని రాజు, జోర్కా నగేష్, అల్లి కృష్ణ, మారగొని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగురి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, అనీల్, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్, అన్నప్రసాదం స్వీకరిస్తున్న అయ్యప్పస్వామి మలదారులు పాల్గొన్నారు,

## క్రిస్మస్ వేడుకల్లో సన్మానానికి దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి డి. సుధారాణి**



వికారాబాద్ బ్యూరో 22 నవంబర్ ప్రజాపాలన : సామజిక సేవ , విద్యాబోధన, సాహిత్యం, కళలు, క్రీడారంగాలలో 10 ఏళ్లకు పైగా కృషిచేస్తున్న క్రైస్తవులు, అలాగే 30 ఏళ్లకు పైగా సేవలందిస్తున్న క్రైస్తవ సంస్థల నుండి క్రిస్మస్ వేడుకలలో సన్మానించేందుకు అర్హులైన అభ్యర్థులు, సంస్థల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని డి. సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లో గౌరవ సత్కారం పొందేందుకు అర్హులైన అభ్యర్తులు, సంస్థలు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. నామినేషన్ ఫారాలు %షిష్.ంషిఎటంషి.అఅ% వెబ్ సైట్ లో పొందవచ్చని తెలిపారు .దరఖాస్తులను డిసెంబర్ 8వ తేది సాయంత్రం 5 గంటల లోపు మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయలన్నారు. వివరాలకు 9440685713 కు సంప్రదించాలని తెలిపారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ నియోజక వర్గం హబ్సిగూడ డివిజన్ రాంరెడ్డి నగర్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అధికారులతో కలిసి డివిజన్లో పర్యటించి అభివృద్ధి పనులను పర్యవేక్షించి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, వాటర్ బోర్డ్ అధికారులతో పాటు డివిజన్ల టీఆర్ఎస్ అధ్యక్షులు డాక్టర్ బి.వి చారి, పల్లె నర్సింగ్ రావు స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.

## సీఎం కృషి వల్లే పంజాబ్ ను మించిన తెలంగాణ..

**ధాన్యం కొనుగోలు ప్రారంభంలో ఎమ్మెల్యే సండ్ర..**



తల్లాడ, నవంబర్ 22 (ప్రజా పాలన న్యూస్): ఆహార ధాన్యాలు ఉత్పత్తిలో దేశంలోనే పంజాబ్ ప్రథమ స్థానంలో ఉండేదని, సీఎం కేసీఆర్ దూరదృష్టి, కృషి వల్లే ఆహార ధాన్యాలు ఉత్పత్తిలో పంజాబ్ ను తెలంగాణ దాటిపోయిందని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మంగళవారం తల్లాడ, తెలగవరం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన అదనపు కలెక్టర్ మధుసూదన్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసినంత కృషి దేశంలో మరెవరూ చేయలేదన్నారు. అందుకే ఆయన రైతు బాంధవుడయ్యారని గుర్తు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ గతంలో కంటే ఈ ఏడాది జిల్లాలో కొనుగోలు కేంద్రాలను పెంచామని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎం ఎస్ చైర్మన్ రాయల శేషగరిరావు, తల్లాడ సొసైటీ చైర్మన్ రెడ్డెమ్ వీర మోహన్ రెడ్డి, జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, రైతు సమన్వయ అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్, ఏఎంసి వై చైర్మన్ ధూపాటి భద్రరాజు, ఎంపీడీవో రవీంద్రారెడ్డి, ఏవో తాజుద్దీన్, ఏపీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## హీరోలు లేకుండా సత్తా చాటే హీరోయిన్లు వీళ్లే!



హీరో ఇమేజ్ నుంచి ప్రేక్షకులంతా సంపూర్ణంగా బయటపడుతోన్న తరుణమిది. కంటెంట్ కి ఇచ్చినంత ప్రాధాన్యత హీరో విషయంలో పెద్దగా కనిపించడం లేదు. చిన్న సినిమాలు సైతం కోట్ల వసూళ్లు సాధించడంతో? స్టార్ హీరో సినిమాలో కథ ఎక్కడటుంది? అని ఓ విశ్లేషణ స్థాయికి ఆడియన్ చేరుకున్నాడు అన్నది సుస్పష్టం. అందుకే మ్యాటర్ ఉన్న నిర్మాతంలా కథల్ని నమ్ముకుని సినిమాలు చేయండి .కాంబినేషన్స్ కాదు...హీరో అనే ఇమేజ్ అంతకన్నా కాదూ అంటూ కొత్త నినాదాన్ని సైతం తెరపైకి తెస్తున్నారు. ఇక కాస్త పేరున్న హీరోయిన్లకి సరైన లేడీ ఓరియేంటెడ్ చిత్రం పడితే బాక్సాఫీస్ నే శాషిస్తున్నారు. ప్రస్తుత జనరేషన్ టాలవుడ్ హీరోయిన్లలో ఆ క్రేజ్ సమంత....కీర్తి సురేష్..సాయి పల్లవికి ఉన్నాయని చెప్పొచ్చు. ఇప్పటికే సమంత క్రేజీ భామగా దూసుకుపోతుంది.కొన్ని లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లోనూ నటించింది. ఇటీవలే 'యశోద'తో ప్రేక్షకుల ముందుకొచ్చి పర్వా లేదనినిపించింది. అలాగే 'మహానటి' తో బాక్సాఫీస్ వద్ద సత్తాచాటిన కీర్తి సురేష్ కి ఆ చరిష్మా ఉంది. ఓవైపు హీరోయిన్ గా నటిస్తూనే అవకాశం వచ్చినప్పుడు లేడీ ఓరియేంటెడ్ కథల్లోనూ నటిస్తోంది. ఇక సాయి పల్లవి అదే తీరున కొనసాగుతోంది.తెలుగులో స్ట్రెయిట్ లేడీ ఓరియేంటెడ్ సినిమా చేయలేదు గానీ.. కోలీవుడ్ లో కొన్ని ప్రయత్నాలు చేసింది. కానీ ముగ్గురికి ఉన్న ఇమేజ్ దృష్ట్యా వాళ్లు ఇంకా ఆ స్థాయి హైట్స్ ని అందుకోలేదని చెప్పాలి. ముగ్గురుకి జనాల్ని థియేటర్ కి రప్పించే సత్తా ఉంది. అంతటి ఛరిష్మా వాళ్లసొంతం. ఒక్కొక్కరి లో ఒక్కో రేర్ క్వాలిటీ ఉంది. పల్లవిలో డాన్సింగ్ స్కిల్స్ సహా నేచురల్ పెర్ఫార్మెన్స్ అమ్మడికి పెద్ద అస్సెట్.అలాగే సమంత నటన కి సైతం అంతే ఫాలోయింగ్ ఉంది. ఇక కీర్తి సురేష్ చలాకీ తనంతో కుర్రాళ్లని ఆకట్టుకోగలదు. నటిగా ఆమె గురించి చెప్పాల్సిన పనిలేదు. తన ట్యాలెంట్ అంతా మహానటిలోనే చూపించింది. కొత్తగా ఆమె గురించి చెప్పాల్సింది లేదు. ఈ ముగ్గరికి కావాల్సింది కేవలం సరైన కథలు మాత్రమే. వాళ్ల ఇమేజ్ కి తగ్గ కథ..పాత్రలు కుదిరితే బాక్సాఫీస్ని దున్నేయడం ఖాయం. ఈ ముగ్గరు గనుక పర్ఫెక్ట్ గా ట్రాక్ లోకి రాగలిగితే టాలీవుడ్ సక్సెస్ రేట్ కూడా మరింత మెరుగ్గా ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## క్లాస్ లుక్ లో సూపర్ స్టైలిష్ గా జూనియర్ ఎన్టీఆర్!



బ్లాక్ బస్టర్ మూవీ ఆర్ఆర్ఆర్ రిలీజ్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ గ్లోబల్ స్టార్ అయ్యాడు. ఈ స్టార్ పెర్ఫార్మర్ తర్వాత ఎన్టీఆర్ 30 అని పిలువబడే ఒక చిత్రంలో కనిపించనున్నారు. తారక్ ప్రస్తుతం ఓ యాడ్ షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఈరోజు, ప్రముఖ అడ్వర్టైజింగ్ మరియు సెలబ్రిటీ ఫోటోగ్రాఫర్ అయిన అవినాష్ గోవారికర్ తన సోషల్ మీడియా ప్రొఫైల్‌లను తీసుకొని జూనియర్ ఎన్టీఆర్ క్లాస్ లుక్‌ను షేర్ చేశారు.అయితే ఈ లుక్ లో జూనియర్ ఎన్టీఆర్ సూపర్ స్టైలిష్ గా ఉన్నాడు. గ్లాసెస్ మరియు సూట్ లో అదరగొట్టాడు. తారక్ కొత్త లుక్ కొద్ది సేపటికే ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. జూనియర్ ఎన్టీఆర్ తదుపరి చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఇటీవల అనిరుధ్ రవిచందర్‌తో కొరటాల శివ సంగీతం గురించి చర్చించారు. వచ్చే నెలలో ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది.

## షారుక్ ఖాన్ కి అంతర్జాతీయ పురస్కారం?



బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ ఇంట అవార్డులు...రివార్డులు కొత్తేం కాదు. ఆయన ప్రతిభను..సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు గానూ జాతీయం.. అంతర్జాతీయ స్థాయిలో పలు అవార్డులు దక్కించుకున్నారు. నటుడిగా ఆయన సేవలు మరింత విస్తృతం చేస్తూ ఖ్యాతిని మరింత పెంచుకుంటున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఆయన గుర్తింపు పెరుగుతోంది.తాజాగా షారుక్ ఖాతాలో మరో అంతర్జాతీయ పురస్కారం చేరింది. రెడ్సీ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివ్ లకి షారుక్ ని ఎంపిక చేసినట్లు చిత్రోత్సవాల నిర్వహకులు ప్రకటించారు. భారతీయ సినిమా రంగానికి షారుక్ సేవల్ని గుర్తించి అవార్డు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సౌదీ అరేబియా జెద్దాలో డిసెంబర్ లో దీనికి సంబంధించిన వేడుకలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా అవార్డును అదే వేదికపై షారుక్ కి ప్రదానం చేయనున్నారు. షారుక్ ఖాన్ ని గౌరవించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు నిర్వహకులు వెల్లడించారు. హిందీ సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవల్నికొనియాడారు. నటుడిగా.. నిర్మాతగా ఆయన సేవల గురించి ప్రత్యకంగా ముచ్చటించారు. తన నటనతో ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల్ని కొన్నేళ్లగా మెప్పిస్తున్నారు.భారతీయ సినిమా చరిత్రలో అత్యంత విజయవంతమైన నటుల్లో ఆయన ఒకరు. డిసెంబర్ లో సౌదీకి ఆహ్వానించి మాప్రత్యేక అతిధిగా చూసుకుంటామని సీఈవో తెలిపారు. అలాగే అవార్డు పట్ల షారుక్ సంతోషం వ్యక్తం చేసారు. ఇలాంటి అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అవార్డు రూపంలో మరో గౌరవం ఎప్పటి మర్చిపోలేనిది. సౌదీ అరేబియా రావడానికి ఎంతో ఉత్సాహంగా ఉన్నాను' అని తెలిపారు. ప్రస్తుతం షారుక్ ఖాన్ నటుడిగా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఏక కాలంలోనే వివిధ షూటింగ్ ల్లో పాల్గొంటున్నారు. 'జవాన్' సహా 'డంకీ'...'పఠాన్' చిత్రాల్లో నటిస్తున్నారు. ఇంకా రెడ్ చిల్లీస్ ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మాణ సంస్థ పనుల్లోనూ తలమునకలై ఉన్నారు.

## 'వారసుడు' వివాదంపై అశ్వనీదత్ పంచ్ వేశారుగా!



తమిళ స్టార్ హీరో విజయ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'వారీసు'. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈ మూవీని నిర్మిస్తున్నారు. తెలుగులో ఈ సినిమాని 'వారసుడు'గా రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ సంక్రాంతికి తమిళ తెలుగు భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. ఇందు కోసం దిల్ రాజు భారీ స్థాయిలో థియేటర్లని కూడా బ్లాక్ చేసి పెట్టుకుంటున్నాడనే వార్తలు మొదలయ్యాయి.అయితే 2023 సంక్రాంతి బరిలో 'వారసుడు'కి ముందే వచ్చేస్తున్నామంటూ తెలుగు సినిమాలు ప్రకటించేశాయి. చిరు నటిస్తున్న 'వాల్తురు వీరయ్య' బాలయ్య నటిస్తున్న 'వీర సింహారెడ్డి' సినిమాలని సంక్రాంతి బరిలో రిలీజ్ చేస్తున్నట్టుగా మైత్రీ మూవీ మేకర్స్ వారు ముందే ప్రకటించేశారు. ఈ నేపథ్యంలో ఈ సినిమాకు థియేటర్లు కేటాయించిన తరువాతే ఇతర డబ్బింగ్ సినిమాలకు ప్రధాన్యత నివ్వాలంటూ తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఇటీవల ఓ ప్రకటన విడుదల చేసింది.దీనిపై టాలీవుడ్ నిర్మాతల్లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే అల్లు అరవింద్ ఈ వివాదంపై స్పందించిన విషయం తెలిసిందే. డబ్బింగ్ సినిమాల రిలీజ్ అని ఆపాలనుకోవడం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఇదిలా వుంటే తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి చేసిన ప్రకటనపై దర్శకుడు ఎన్. లింగుస్వామి తాజాగా నిప్పులు చెరిగిన విషయం తెలిసిందే. నిర్మాతల మండలి చేసిన ప్రకనకే కట్టుబడి వుంటే పరిస్థితులు 'వారీసు'కు ముందు 'వారీసు'కు తరువాత సినిమా అనేలా వుంటాయని హెచ్చరించాడు.తాజాగా ఈ వివాదంపై భారీ చిత్రాల నిర్మాత సి. అశ్వనీదత్ స్పందించారు. సంక్రాంతికి విడుదలయ్యే అనువాద చిత్రాలకు థియేటర్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వకూడదనే ప్రకటనని వెంటనే నిర్మాత మండలి ఉపసంహరించుకోవాలన్నారు. ఇలాంటి ప్రకటనలు చిత్ర పరిశ్రమను తప్పుదోవ సట్టించడంతో పాటు పొరుగు పరిశ్రమలతో మనకున్న అనుబంధాన్ని మన సినిమాల మార్కెట్ ని దెబ్బతినేలా చేస్తున్నాయన్నారు.మన సినిమాలు మన దగ్గర ఎలా ప్రదర్శితం అవుతున్నప్పటికీ చాలా వరకు అనువాద మార్కెట్ ఓటీటీల పుణ్యమా అని గట్టెక్కుతున్నాయి. తమిళంలో మన సినిమాలు మంచి వసూళ్లని సాధిస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో అనువాద చిత్రాలకు మనం ప్రాధాన్యం ఇవ్వకూడదని ఎలా అంటారు. అది ఆత్మహత్యా సాదృశ్యమే అవుతుంది. ఒక తెలుగు నిర్మాత తెలుగు దర్శకుడితో సినిమా చేశారు. దాన్ని సంక్రాంతికి విడుదల చేసుకుంటే తప్పేముంది. మరో నిర్మాత మాత్రం ఒకేసారి రెండు సినిమాలు రిలీజ్ చేసుకోవచ్చా?.. ఈ విషయంలో నిర్మాతల మండలి ప్రకటనని ఖండిస్తున్నా..' అంటూ చీవాట్లు పెట్టారు.

## ప్రభాస్ కోసం ఎంత చేయాలో అంతా చేస్తున్నాడు..!




అగ్ర నిర్మాత అశ్వినీదత్ అల్లుడు నాగ్ అశ్విన్ 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాతో డైరెక్టర్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యాడు. తొలి చిత్రంతోనే అందరి దృష్టిని ఆకర్షించిన నాగి.. రెండో సినిమా 'మహానటి' తో నేషనల్ అవార్డ్ అందుకొని జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాడు. దర్శకుడుగా ఒక్క సినిమా అనుభవంతో అలనాటి నటి సావిత్రి బయోపిక్ ని ఎలా తీయగలడని సందేహించిన వారందరూ ముక్కు మీద వేలేసుకునేలా చేశాడు నాగ్ అశ్విన్. ఈ క్రమంలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ తో సినిమా చేసే ఛాన్స్ దక్కించుకొని మరోసారి అందరినీ ఆశ్చర్య పరిచాడు.ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న తాజా చిత్రం "ప్రాజెక్ట్ కె". ఇది మూడో ప్రపంచ యుద్ధం నేపథ్యంలో సైన్స్ ఫిక్షన్ కథాంశంతో రూపొందే సూపర్ హీరో మూవీ అని తెలుస్తోంది. దీంతో ప్రేక్షకులకు సరికొత్త వరల్డ్ లోకి తీసుకెళ్లడానికి టీమ్ అంతా తీవ్రంగా కష్టపడుతోంది."ప్రాజెక్ట్ కె" చిత్రాన్ని వైజయంతీ మూవీస్ బ్యానర్ లో అశ్వినీ దత్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. దీనికి దాదాపు రూ.500 కోట్లకు పైగా బడ్జెట్ ను కేటాయించినట్లు టాక్. హాలీవుడ్ సినిమాల స్థాయిలో అత్యున్నత సాంకేతికతతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.ఇది పాన్ ఇండియా కాదు.. పాన్ ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్ అని మేకర్స్ ప్రకటించారు. అందుకే నాగ్ అశ్విన్ అండ్ టీమ్ చాలా ఎక్కువగా కష్టపడాల్సి వస్తోంది. ప్రతీది కొత్తగా క్రియేట్ చేయాల్సి రావడం.. ఎంతో శ్రమతో కూడుకున్నది కావడంతో ప్రీ ప్రొడక్షన్ పనులకే ఏడాదిన్నర సమయం తీసుకున్నారు. 2020 ఫిబ్రవరిలో 'ప్రాజెక్ట్ కె' చిత్రాన్ని అధికారికంగా ప్రకటించగా.. 2021 జూలైలో రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన ప్రత్యేకమైన సెట్ లో షూటింగ్ ప్రారంభమైంది. అయితే ప్రతీది ఇనిషియల్ స్టేజీ నుంచి నేర్చుకొని తెరకెక్కించాల్సి రావడంతో.. చిత్ర బృందానికి కూడా కొత్తగా ఉంటోందని తెలుస్తోంది. ఇటీవల నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. ప్రాజెక్ట్ కె సినిమా పూర్తిగా కొత్తదని.. స్క్రిప్ట్ కూడా చాలా విభిన్నంగా ఉంటుందని అన్నారు. 'మహానటి' కి కార్లను అద్దెకు తీసుకువచ్చి షూట్ చేసినట్లుగా ఈ చిత్రానికి చేయలేమని.. ఎందుకంటే ఇందులో ఉపయోగించడానికి కావాల్సిన వెహికల్స్ ఎక్కడా దొరకవని.. తామే తయారు చేసుకుంటున్నామని.. సినిమా కచ్చితంగా కొత్తగా ఉంటుందని దర్శకుడు పేర్కొన్నారు.మొత్తం మీద నాగ్ అశ్విన్ అండ్ టీమ్ ప్రభాస్ పాన్ ఇంటర్నేషనల్ కోసం న్యూ వరల్డ్ ని క్రియేట్ చేయడానికి.. ప్రేక్షకులకు విజువల్ వండర్ ని అందించడానికి చాలా కష్టపడుతున్నారని అర్థమవుతుంది.

## దక్షిణాది రీమేక్ లే ఊపిరి పోస్తున్నాయా?




గత కొంత కాలంగా బాలీవుడ్ తీవ్ర గడ్డు పరిస్థితుల్ని ఎదుర్కొంటోంది. కోవిడ్ తరువాత బాలీవుడ్ పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఏ స్టార్ సినిమా చేసినా గతలంఓ బాక్సాఫీస్ వద్ద కోట్ల వర్షం కురిసేది కానీ ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన అమీర్ కాన్ అక్షయ్ కుమార్ కంగన లాంటి స్టార్స్ చేతులు ఎత్తేశారు. వీరు నటించిన సినిమాలేవీ బాక్సాఫీస్ వద్ద ఆకట్టుకోలేకపోయాయి.భారీ డిజాస్టర్ లుగా నిలిచాయి. అమీర్ ఖాన్ నటించిన లాల్ సింగ్ చడ్డా కంగన నటించిన ధాకడ్ అక్షయ్ కుమార్ నటించిన సమ్రాట్ పృథ్వీరాజ్ వంటి సినిమాలు రణ్ బీర్ కపూర్ శంషేరా భారీ డిజాస్టర్ లుగా నిలిచి బాలీవుడ్ మేకర్స్ కి షాకిచ్చాయి. అక్షయ్ కుమార్ నటించిన సమ్రాట్ పృథ్వీరాజ్ ప్రేక్షకులు లేక షోలే క్యాన్సిల్ చేయాల్సిన పరిస్థితి తలెత్తిందంటే బాలీవుడ్ స్టార్ హీరోల పరిస్థితి ఎంత దారుణంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.ఇలాంటి సమయంలో కార్తీక్ ఆర్యన్ నటించిన భూల్ భులాయ్యా 2 అనూహ్య విజయాన్ని సాధించి ఈ మధ్య కాలంలో విడుదలైన సినిమాల్లో హయ్యెస్ట్ గ్రాసర్ గా నిలిచింది. 2007లో దక్షిణాది మూవీ చంద్రముఖి ఆధారంగా తెరకెక్కిన భూల్ భులాయ్యా కిది సీక్వెల్ కావడం గమనార్హం. ఈ మూవీ తరువాత రణ్ బీర్ కపూర్ నటించిన బ్రహ్మాస్త్ర ఫరవాలేదని పించినా ఈ స్థాయిలో టాక్ ని మాత్రం సొంతం చేసుకోలేకపోయింది.ఈ నేపథ్యంలో బాలీవుడ్ ని ఆదుకునేది ఎవరు? మళ్లీ పూర్వ వైభవాన్ని అందించేది ఎవరు? అనే చర్చ బాలీవుడ్ లో మొదలైంది. ఈ నేపథ్యంలో అజయ్ దేవగన్ దక్షిణాది సూపర్ హిట్ ఫిల్మ్ దృశ్యం 2 రీమేక్ తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. టాబు శ్రియ కీలక పాత్రల్లో నటించిన ఈ మూవీ బాలీవుడ్ లో కొత్త ఆశల్ని చిగురింపజేస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని సాధిస్తోంది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB · SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989